17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 25 ఫిబ్రవరి 2024 | పేజీలు 13

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకీ సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పల్లకీ సేవ అత్యంత వైభవంగా, భాజా భజంత్రీల నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం ఉదయమే శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి విశేష పూజలు జరిపారు. స్వామి మూలమూర్తికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకీలో కొలువు తీర్చారు. అనంతరం సతీ సమేత స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి ఉత్సవమూర్తులను మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ముచుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. తదుపరి స్వామివారికి ప్రాకారోత్సవం నిర్వహించి, ఉత్సవ మూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం వద్ద కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన భక్తులకు అన్నదాన సంతర్పణ కావించారు. ఉరవకొండ అర్బన్ సీఐ తిమ్మయ్య లక్ష్మీ

మిగతా 3లో



# సిద్ధమా!!

- ఉమ్మడి అనంతపురం జిల్లాలో 9మంది టిడిపి అభ్యర్థుల ఖరారు
- టిడిపిలో నయా జోష్
- గెలుపు పై ధీమా

02

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలకు 9 మంది అభ్యర్థులను శనివారం తెలుగుదేశం పార్టీ ఖరారు చేసింది ఇందులో పార్టీ సీనియర్ నేతలకు అవకాశాలు దక్కాయి. రాయదుర్గం కాలవ శ్రీనివాసులు, రాప్తాడు పరిటాల సునీత, ఉరవకొండ పయ్యావుల కేశవ్, కళ్యాణదుర్గం అమిలినేని సురేంద్రబాబు, తాడిపత్రి జేసీ అస్మిత్ రెడ్డి, సింగనమల బండారు శ్రావణి శ్రీ, హిందూపురం నందమూరి బాలకృష్ణ, పెనుగొండ సవితమ్మ, మడకశిర డాక్టర్ సునీల్ అభ్యర్థులను ఖరారు చేశారు.

అనంతపురం, మేజర్‌న్యూస్:



## ఏపీపీఎస్సీగ్రూప్- 2 పరీక్షకు
# సర్వం సిద్ధం

- అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు
- హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలి
- సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలకు అనుమతి లేదు
- పరీక్ష ముగిసేవరకు అభ్యర్థులు హాల్ లోనే ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:

ఈనెల 25వ తేదీన నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్– 2 పరీక్ష కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సర్వం సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి 01:00 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా

మిగతా 02



## శ్రీ సవదత్తి రేణుకా దేవి రథోత్సవంలో
### పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం, మేజర్ న్యూస్ :శ్రీ సవదత్తి రేణుకా దేవి రథోత్సవంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు. శనివారం అంగరంగ వైభవంగా శ్రీ సవదత్తి రేణుక ఎల్లమ్మ దేవి అమ్మవారి మహారథోత్సవం సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెట్టు గోవింద రెడ్డి అమ్మవారి రథోత్సవం లో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరీ ఉపేంద్ర రెడ్డి, పాటిల్ వెంకట్ రెడ్డి, బాల రెడ్డి భక్తులు పాల్గొన్నారు

## నార్పల కలను
# సాకారం చేశాం..

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.
- జగనన్న అండతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి
- హామీని నెరవేర్చని గత పాలకులు..
- రూ.2.50 కోట్ల వ్యయంతో కూతలేరు బ్రిడ్జిను ప్రారంభించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.

గార్లదిన్నె మేజర్ న్యూస్ :

గత ప్రభుత్వాల ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు చేయని పనిని చేసి చూపించి నార్పల మండల ప్రజల కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.



నార్పల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కూతలేరు బ్రిడ్జ్ ను ఆమె ప్రారంభించారు. గత పాలకులు కూతలేరు బ్రిడ్జి నిర్మిస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాజీ లయ్యారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పద్మావతి నార్పల మండల ప్రజలకు కూతలేరు బ్రిడ్జిని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. నేడు నెరవేర్చారు. మాట తప్పని మడమ తిప్పని సీఎం జగనన్న ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి నార్పల మండల ప్రజలకు ఇచ్చిన హామీనీ నేడు సగర్వంగా నెరవేర్చుకున్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ, నిన్న తెలుగుదేశం పార్టీ కూతలేరు బ్రిడ్జి నిర్మిస్తామని ఇచ్చిన హామీనే నెరవేర్చకుండా కాలయాపన చేసి వెళ్లిపోయారు.

మిగతా 03

## ఎన్నికల వేళ గ్రామాల్లో
# అప్రమత్తంగా ఉండండి

- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్
- ఆత్మకూరు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
- రికార్డుల నిర్వహణపై సమీక్ష.. యు.ఐ కేసులు తగ్గించాలని సూచనలు



03

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

ఎన్నికల వేళ సమస్యాత్మక గ్రామాలలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. జిల్లాలోని ఆత్మకూరు పోలీసు స్టేషన్ ను ఈరోజు జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ మరియు రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్, లాకప్ గదులను పరిశీలించారు. ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ ప్రభావిత/ సమస్యాత్మక

## లింగ వివక్ష నిర్మూలన పై అవగాహన కార్యక్రమం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** యల్లనూరు మండలం తిమ్మంపల్లి పిహెచ్ సీ పరిధిలోని దంతలపల్లి సచివాలయంలో డాక్టర్ కీర్తన ఆధ్వర్యంలో శనివారం లింగ వివక్ష నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కీర్తన మాట్లాడుతూ మహిళలు మొదటి కాన్పులో ఆడబిడ్డ పుట్టిన తర్వాత, రెండవ కాన్పు గర్భవతులు లింగ నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ చేయించుకోకూడదని తెలిపారు. అబార్షన్లు చేయించుకోవడం వల్ల మహిళకు రక్తస్రావం ఎక్కువ అయి తల్లి చనిపోయే ప్రమాదం వుందని తెలిపారు. స్కానింగ్ చేసిన, ప్రోత్సహించిన వారికి రూ.10,100 జరిమానా, మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీనారాయణమ్మ, ఎంపి హెచ్ ఎస్ విజయలక్ష్మి, రాము, ఏఎన్ఎం జయలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి ప్రమీల, ఆశా, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ



**శింగనమల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరస్వతి పూజా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము ద్వితీయ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు విద్యార్థినిలు భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కాలేజ్ యాజమాన్యం విద్యార్థినిలు మంచి ఉత్తీర్ణత సాధించి వారి తల్లిదండ్రులకు కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు సూచించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను హాజరై సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగనమల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ కార్యాలయానికి అద్దె కారు కోసం టెండర్ల ఆహ్వానం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారుల విధి నిర్వహణకు కోసం ఒక ఇన్నోవా క్రిస్ట వావనం ఆరు నెలల కాలపరిమితికి అద్దె కోసం గుర్తింపు పడిన అధికృత ఏజెన్సీ ఏజెన్సీ నుంచి టెండర్లను సీల్డ్ కవర్ ద్వారా , జిల్లా పరిషత్ కార్యాలయం, ముఖ్య కార్యనిర్వహణ అధికారి పేరు మీద టెండర్లను ఈనెల 28 లోపు సమర్పించాలని ముఖ్య నిర్వహణ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కారు ఒక నెలకు 2500 కిలోమీటర్ల వరకు రూ.60,000 చెల్లించనున్నట్లు, 2500 కిలోమీటర్లు దాటితే అదనంగా కిలోమీటర్ కు రూ. 15 లు అదనంగా చెల్లించనున్నట్లు తెలిపారు. టెండర్లు ఆమోదించుట, రద్దు చేయుట కు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారికి సర్వ హక్కులు ఉంటాయని, గడువు దాటిన టెండర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబడవని తెలిపారు. టెండర్లకు సంబంధించిన సాధారణ నియమ నిబంధనలను జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు సందర్శించి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు.

## 27న మహిళలకు ఉద్యోగ మేళా

### ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళల కొరకు ప్రముఖ మొబైల్ / ఎలక్ట్రానిక్ తయారీ సంస్థ ఉద్యోగమేళా

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ మరియు మొబైల్ / ఎలక్ట్రానిక్ తయారీ సంస్థ ఆధ్వర్యంలో లి27.02.2024 (మంగళవారం)లి స్థానిక లిఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్డిటి స్టేడియం ఎదురుగా, అనంతపురములి నందు మహిళలకు ప్రత్యేకంగా ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి పాస్ నుండి డిగ్రీ పాస్ / ఫెయిల్ అయిన వారు, 18 - 26 సంవత్సరముల వయస్సు కలిగిన నిరుద్యోగ లి"మహిళ"లలి కొరకు ఉద్యోగమేళా నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థి తప్పక 43-65 కేజీల బరువు వుండవలెను మరియు ఎత్తు 145 సెం. మీ. పైబడి ఉండాలన్నారు. ఈ ఉద్యోగ మేళా నందు సెలెక్ట్ అయిన మహిళా అభ్యర్థులు నర్సాపుర ఇండస్ట్రియల్ ఏరియా, కోలార్ నందలి ప్రముఖ మొబైల్ / ఎలక్ట్రానిక్ తయారీ సంస్థ నందు ప్రొడక్షన్ ఆపరేటర్స్/టెక్నికల్ ఆపరేటర్గా అవకాశం ఉంటుందని తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలసరి లిజీతము రూ.18,715 ం ఈఎస్ఐ, పిఎఫ్ం . 1,000 అందించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరములకు సంప్రదించవలసిన ఫోను నెంబర్ కు 9513822234 సంప్రదించాలని కోరారు. కావున నిరుద్యోగ మహిళలు ఈ ఉద్యోగ అవకాశములను ఉపయోగించుకోవలసినదిగా కోరారు.

## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



**అనంతపురం సిటీమేజర్ న్యూస్:** ప్రయాణికులు, వినియోగదారులకు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ పి. సుధాకర్, ఇన్స్పెక్టర్ గౌస్ హెచ్చరించారు. శనివారం పట్టణంలో ఆర్.టి .సి. బస్టాండ్ లోని షాపులపై వారు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలో అధిక ధరలకు తినుబండారాలు, బిస్కెట్ ప్యాకెట్లు, కూల్ డ్రింక్ , ఐస్క్రీమ్ లు మొదలగు వస్తువులు అమ్ముతున్నందుకు 6 కేసులు నమోదు చేశారు. ప్రయాణికులు మోసపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాపారస్తుల అవగాహనా నిమిత్తం పాటించవలసిన లీగల్ మెట్రాలజీ చట్టం నియమ నిబంధనలను వివరించారు. తనిఖీలలో లీగల్ మెట్రాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకుతోటపల్లిలో ప్రత్యేక వైద్య శిబిరం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ యన్ యస్ యస్ యూనిట్ -1 ప్రత్యేక శిబిరం రెండవ రోజు న శివ సాయి హాస్పిటల్, అపెక్స్ ఫార్మాస్యూటికల్, మేఏర్ ఆర్గనిక్స్ ప్రైవేట్ లిమటెడ్ సహకారంతో ఉచిత యముకల పటుత్వ పరీక్ష శిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరం లో ప్రత్యేకంగా యముకల పటుత్వ పరీక్ష యంత్రమును శివ సాయి హాస్పిటల్ వారు తెప్పించి ఆకుతోట పల్లి గ్రామస్థులకి ఉపయోగించి యముకల భలాన్ని పరీక్ష చేసి సమస్యలకు తగ్గ పరిష్కారాన్ని నైపుణ్యం కలిగిన వైద్యులచే సలహాలు తీసుకుని సమస్యలకు తగ్గ మందులని శిభిరంలోనే సరఫరా చేశారు. ఈ శిబిరం లో డా. టి.చైతన్య, డా. సుంకు గౌరీ శంకర్ ఆకుతో టపల్లి గ్రామస్థులకు యముకల సమస్యలకు తగిన సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం. వి. లక్ష్మయ్య, యస్ కె యు యన్ యస్ యస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్. మురళీధర రావు , యస్ కె యు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి సోమశేఖర్ , ఆకుతోటపల్లి సర్పంచ్ సి. గురు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యస్ కె యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం.వి.లక్ష్మయ్య




మాట్లాడుతూ ఈ ఉచిత శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని గుర్తించి ఆకుతోటపల్లి గ్రామస్థులు ఉపయోగించుకోమని సూచించారు. ఈ శిబిరంలో యస్ కె యు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ సేవ సంస్థ అనగా పూర్తిగా సేవ చేయడమే దాని ప్రకారమే యన్ యస్ యస్ వాలంటీర్లు సేవ దృక్పథం తో శిబిరంలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ శిబిరంలో సుమారుగా 250 మంది గ్రామస్థులు వచ్చి వారి సమస్యలకు తగిన సలహాలు సూచనలు వైద్యులచే పొంది అవసరమైన మందులను ఉచితముగా పొందినారు. ఈ సందర్భంగా యన్ యస్ యస్ యూనిట్-1ప్రోగ్రాం ఆఫీసర్ పి. సత్య సౌమ్య గారు మాట్లాడుతూ ఆకుతోటపల్లి గ్రామస్థులు సుమారుగా 250మంది పరీక్ష చేసుకొనగ 200మందికి వైద్య పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

## ఏపీపీఎస్సీగ్రూప్- 2 పరీక్షకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

అనుమతి లేదన్నారు. అభ్యర్థులు ఉదయం 09:30 గంటల నుంచి 10 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్ తో కలిపి 10:15 గంటల వరకు అనుమతించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 111 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 32,391 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. జిల్లాలో పరీక్షల కోసం 38 మంది రూట్ ఆఫీసర్లు ( సీనియర్ జిల్లా స్థాయి అధికారులు), 111 మంది లైజన్ ఆఫీసర్స్ (మండల స్థాయి అధికారులు)లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

### సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలు అనుమతి లేదు

గ్రూప్- 2 పరీక్షకు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలు అనుమతి లేదన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్, మొదలైనవి) తీసుకురావాలన్నారు. పరీక్షలు రాసే దివ్యాంగుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఏర్పాట్లు చేశామని తెలిపారు. వేసవి కావడంతో అభ్యర్థుల భద్రత కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు కల్పించామని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందన్నారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నంబర్ 08554-220009 అందుబాటులో ఉంటుందని, సందేహాలు ఉంటే సంప్రదించాలని కోరారు. పరీక్ష మొదలైన దగ్గర్నుంచి పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల నుంచి అభ్యర్థులు బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని పేర్కొన్నారు. గ్రూప్-2 పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలని అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

## రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా పరిటాల సునీతను ప్రకటించడం పై సంబరాలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంపై శనివారం ఆత్మకూరు మండల పార్టీ కార్యాలయం వద్ద టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిటాల సునీతమ్మ మంచి మెజారిటీతో గెలిపించుకోవడానికి నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసే మంచి మెజార్టీ సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు ప్రధాన కార్యదర్శి గడిపూడి నారాయణస్వామి, మాజీ కన్వీనర్ వెంకట్ నారాయణ సూర్యనారాయణ ,మాజీ వైస్ ఎంపీపీ పిల్లల ప్రతాప్ ,ఆత్మకూరు మండలం రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్రా రెడ్డి ,ఆత్మకూరు మండలం తెలుగు ఉపాధ్యక్షుడు అంకె ఆనందు ,రాప్తా నియోజకవర్గం వాల్మీకి సాధికార కందులు ఓబుల పత్తి ,రామదాసు, పూల ఓబళపతి వాణి విభాగం కార్తీక్ , ఆత్మకూరు గ్రామకం అధ్యక్షుడు బొమ్మయ్య ,సత్యనారాయణ చౌదరి ,మహిళా విభాగం లక్ష్మి, దేవమ్మ, చిన్నమ్మ ,వడ్డే సర్దార్ అప్ప దిలీప్ కుమార్, నాయి బ్రాహ్మణ ఆనందు, గ్యాస్ శ్రీనివాసులు, చాకలి హరి ,చాకలి రవి ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధమా!!

మొదటి పేజీ తరువాయి

### కార్యకర్తల్లో జోష్..

అనంతపురం ఉమ్మడి జిల్లా పరిధిలో 14 నియోజకవర్గాలకు 9 మంది అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ ఖరారు చేయడంతో పార్టీ శ్రేణులు అభిమానుల్లో పెద్ద ఎత్తున కొత్త జోష్ కొనసాగింది. ప్రధానంగా ఆయా నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయడంతో వారి అభిమానులు ఇళ్ల వద్ద పార్టీ కార్యాలయాల వద్ద భారీ సందడితో పటాకులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీని నమ్ముకున్న వారికి సముచిత స్థానం కల్పించారని దీంతో ఆయా ప్రాంతాలలో సందడి నెలకొంది.

### గెలుపుపై ఎవరి ధీమా వారిదే!!

అభ్యర్థుల ప్రకటన అనంతరం పార్టీ శ్రేణులు విజయం తథ్యం అంటూ తమ ధీమాను వ్యక్తం చేశారు. బండారు శ్రావణిశ్రీ అమిలినేని సురేంద్రబాబు పయ్యావుల కేశవ్ పరిటాల సునీత కాలవ శ్రీనివాసులు తోపాటు పలువురు తమ విజయం ఇక తథ్యమని ధీమాను వ్యక్తపరిచారు. గత ఐదేళ్ల నుంచి కార్యకర్తల్లో ప్రజలలో ఉంటూ వారి సమస్యలపై పోరాటం సాగించామని ప్రజల మద్దతు పూర్తిస్థాయిలో తమకే ఉంటుందంటూ వారు తమ గెలుపు పై ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉరవకొండలో తెదేపా ఆధ్వర్యంలో సంబరాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్:** ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమైన పయ్యావుల కేశవ్ ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అనంతపురం



జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, తెదేపా పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు, మండల కార్యదర్శి జంగడి గోవిందు, ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్ ధీమా వ్యక్తం చేశారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థిగా పయ్యావుల కేశవ్ పేరును ప్రకటించడంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం నుంచి గడియార స్తంభం వద్ద కవిత హోటల్ సర్కిల్ వరకు ప్రదర్శన చేపట్టారు. అక్కడ భారీ స్థాయిలో టపాసులు పేల్చి హర్షం వ్యక్తం చేశారు. అందరికీ మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. గత రెండు దశాబ్దాల క్రితం ఉరవకొండ శాసనసభ్యునిగా పయ్యావుల కేశవ్ 18 వేల మెజార్టీతో గెలుపొంది రాజకీయ అరంగేట్రం చేశారని గుర్తు చేశారు. త్వరలో రానున్న 2024 ఎన్నికల్లో అంతకన్నా భారీ మెజార్టీతో కేశవ్ ను గెలిపించుకొని తమ సత్తా చాటుతామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మోపిడి కేశన్న, కండక్టర్ తిమ్మప్ప, వార్డు సభ్యులు రామాంజనేయులు, మాజీ ఎంపిటిసి సుంకన్న, ఈడిగ జగదీష్, శంకర సుదర్శన్, నిమ్మల ప్రసాద్, ఇంద్రావతి సుధాకర్, మోపిడి రాజగోపాల్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ నాగన్న, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల



**యాడికి, మేజర్ న్యూస్ :** ఈ నెల రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యవస్థాపకుడు శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుకు సంబంధించి కరపత్రాలను శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఆవరణలో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 28 గుత్తి సితార ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ కులాలు వర్గీకరణ కోసం 1994 నుండి 2024 అలుపెరుగని పోరాటం జరిగిందని సామాజిక సమావేశం నిర్వహించి విషయం తెలియపరచడం కోసమే ఈ సమావేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మానిటరింగ్ కమిటీ పెద్ద పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ ఈశ్వరయ్య, మండల నాయకులు నరసింహులు, గాంధీ, పెద్ద పుల్లయ్య, సూర్యుడు, వెంకటరాముడు. బాలు, మస్తాన్, శేఖర్ పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన అస్మిత్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని నంబర్ వన్ టీ స్టాల్ యజమాని టిడిపి కార్యకర్త అల్లా ప్రకాష్ గత పది రోజులు క్రితం కాలు విరగడంతో విషయం తెలుసుకున్న తాడిపత్రి టిడిపి ఇన్చార్జ్ జెసిస్మిత్ రెడ్డి శనివారం అల్లా బకాష్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. నేను ప్రచారానికి వచ్చినప్పుడల్లా ఎంతో ఉత్సాహంగా నా వెంట ప్రచారం చేశావని ప్రస్తుతం నీకు కాలు విరగడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సేవలు ఎనలేనివి



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో వాలంటీర్ల వందనం కార్యక్రమంలో భాగంగా సేవావజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను పొందిన వాలంటీర్లను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో పేదలకు అన్ని పథకాల పంపిణీలో వలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని వారు చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. ఇంతటి సేవా వారికి చేస్తున్న వాలంటీర్లకు సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన అవార్డులతో మరింత బాధ్యత వాలంటీర్లపై పెరిగిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అందుకోవడంతో పాటు గ్రామాల్లో సంక్షేమాన్ని సకాలంలో వర్తింపజేసి, వారి అభిమానాన్ని పొందాలని సూచించారు. తర్వాత సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులు, సర్టిఫికేట్, మెడల్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రకటించిన అభ్యర్థులందరూ విద్యావంతులే!!

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు మరియు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విడుదల చేసిన 99మంది అభ్యర్థుల జాబితాలో అత్యంత విద్యావంతులకు స్థానం కల్పించారని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి ప్రకటనలో తెలియజేశారు. విడుదలైన సభ్యుల జాబితాను విద్యావంతుల జాబితాగా వర్ణించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రస్తుతం పరిస్థితులు విద్యావంతులు అవసరమని జగన్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాశనం చేసిందని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థిక పరిస్థితి ఎంత మాత్రం బాగా లేదని విద్యావంతులకు అవకాశం కల్పించడం వల్ల రాష్ట్ర అభివృద్ధిలో చెందుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ జనసేన అభ్యర్థులు జాబితాలో ఐఏఎస్ ఒకరు, పీహెచ్డీ ఇద్దరు, పోస్ట్ గ్రాడ్యుయేట్ 30మంది, ఎంబీబీఎస్ ముగ్గురు, గ్రాడ్యుయేట్ చదివినవారు 63 మంది. వీరంతా విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

## అధికారంలోకి వస్తే మీ సమస్యలు తీరుస్తాం

### చిన్న చిన్న సమస్యలపై నాయకులకు సూచనలు



### జెసి అశ్విత్ రెడ్డి

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని శనివారం టీచర్స్ కాలనీ, శాంతినగర్ వివిధ కాలనీలో తాడిపత్రి ఇంచార్జ్ జెసి అస్మిత్ రెడ్డి పర్యటించారు. అశ్విత్ రెడ్డికి డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పంచాయతీ అధికారులకు, పాలకులకు తెలిపిన పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఏది ఏమైనా అధికారంలోకి వస్తే మీ సమస్యలని పరిష్కరిస్తామని ప్రస్తుతం మా చేతనైన సమస్యను తీరుస్తామని జెసి అస్మిత్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టికెట్ కాలవ శ్రీనివాసులుకు ప్రకటించడంతో సంబరాలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ చంద్రబాబు నాయుడు కాలవ శ్రీనివాసులకు ప్రకటించడంతో స్థానిక బస్టాండ్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్స్ పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ కల్యకుర్తిల్లాలెప్ప మాట్లాడుతూ రాయదుర్గం పర్యటనకు వచ్చిన చంద్రబాబు నాయుడు ఆనాడే చెప్పినాడు కాల్వ శ్రీనివాసులకే రాయదుర్గం టిక్కెట్టు అని పార్టీ నాయకులకు అందరికీ నమ్మకం ఉంది. ఆ నమ్మకం నేడు నిజమైంది అన్నారు. వైసీపీ పాలనలో విసుగు చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారన్నారు కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాయదుర్గం నియోజకవర్గంలో వేలాది మంది ప్రజలు తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ప్రతిరోజు వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వేలమంది కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారన్నారు.



2024లో రాయదుర్గంలో కాల్వ శ్రీనివాసులు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు విజయసంకేతం ఎగరవేసి తెలుగుదేశం పార్టీ అధికారం చేదికించుకుంటుదని అన్నారు. ప్రజలకు బీసీలకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాయడం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆనందరాజులు, మాబుసాబ్, మిల్లు చంద్రశేఖర గుప్తా, రైతు డిపో చాంద్ భాషా, తుంకూర్ నజీర్, వేలూరు మరియప్ప, శరభన్న గౌడ, అశోక్, ముజ్జు, కురుబ తిప్పేస్వామి, నాగరాజు, దత్త వరుణ్, ఎం ఓబులేషు, అనిల్, బిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వార్ల రుద్ర హోమంలో పాల్గొన్న డాక్టర్ దంపతులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు తిమ్మాపురం గ్రామంలో శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో జరిగిన రుద్ర హోమం మరియు శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవంలో సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ అధినేతలు మరియు డాక్టర్ దంపతులు డాక్టర్ జి ఎన్ వెంకటేష్ మరియు అనంతపురం టిడిపి పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పాల్గొని గౌరీ శంకరుల ఆశీర్వాదము పొందారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణ, కదిరప్ప, గోవిందరాజులు, రవి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం స్మశాన వాటికలో ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాటు చేయండి

### నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ముస్లిం స్మశాన వాటికలో ఆదివారం నిర్వహించనున్న ప్రత్యేక ప్రార్థ నల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ఆదేశించారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్ తో కలిసి శనివారం స్మశాన వాటికలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఆదివారం శబ్ ఏ బరాత్ పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున ముస్లింలు స్మశాన వాటికలో ప్రార్థనలకు హాజరవుతారని వారు వెల్లడించారు. దీంతో నగరంలోని హౌసింగ్ బోర్డ్ స్మశాన వాటికను పరిశీలించారు. ప్రధానంగా నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట ప్రార్థనలు చేసేందుకు వస్తారని దీంతో పెద్ద ఎత్తున లైటింగ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గత ఐదు రోజులుగా పనులు కొనసాగిస్తున్నట్లు అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నేటి సాయంత్రం లోపు పనులన్నీ పూర్తి చేయాలని తెలిపారు. నగర శివారులోని హెచ్ ఎల్ సి కెనాల్ వద్ద ఉన్న ముస్లిం స్మశాన వాటికలో కూడా పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అబూ సాలేహా, ఇసాక్, రహంతుల్లా, బాబా ఫక్రుద్దీన్, కో ఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ 1 రఫీ, గఫార్, మహబూబ్ బాషా, ఆదం, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల గడ్డివాముకు నిప్పు

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని



కాలవ గడ్డపై నివాసం ఉన్న కసాపురం ఆంజనేయులు అనే రైతు యొక్క గడ్డివామి షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైంది. సకాలంలో స్పందించి ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు అదుపు చేశారు. రైతు ఆంజనేయులుకు లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తను జీవనాధారం పాడి పశువులని వాటిపై జీవనం సాగిస్తున్న తమకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆంజనేయులు కోరుతున్నాడు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకీ సేవ

మొదటి పేజీ తరువాయి

నరసింహ స్వామి వారిని దర్శించుకుని, స్వామి ఆశీర్వచనం అందుకున్నారు. స్వామి వారి పల్లకీ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ గ్రామాల్లో అప్రమత్తంగా ఉండండి

మొదటి పేజీ తరువాయి

గ్రామాలలోని తాజా పరిస్థితులపై ఆరా తీశారు. గ్రామాలలో అశాంతి, అలజడులు, సమస్యలకు కారణమయ్యే వారిపై నిరంతర నిఘా వేయాలన్నారు. గట్టిగా పని చేయాలన్నారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డును సమీక్షించారు. కేసులు త్వరితగతిన పూర్తీ చేయాలన్నారు. దొంగతనాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను వెంటనే డిస్పోజల్ చేయాలన్నారు. శాంతిభద్ర తల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, గంజాయి, నాటు సారా తయారీ, అమ్మకం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ కు వచ్చిన పిటీషనర్లతో మాట్లాడారు. ఎస్పీ ఆకస్మిక తనిఖీల్లో ఎస్సై మునీర్ ఉన్నారు.

## నార్పల కలను సాకారం చేశాం..

మొదటి పేజీ తరువాయి



ఇచ్చిన హామీనే తూచా తప్పకుండా నెరవేర్చిన ఘనత పద్మావతికే దక్కుతుంది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నికలకు ముందు కూతలేరు బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం పూర్తి చేసుకున్న తర్వాత ఎన్నికలకు వస్తామని చెప్పిన విధంగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశామన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి అనేక ఆటంకాలు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం కోసం వాటిని లెక్కచేయకుండా బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి మాట ఇస్తే తప్పని ప్రభుత్వం వైఎస్సార్సీపీ అని రుజువు చేశామన్నారు. శింగనమల చెరువు లోకలైజేషన్, నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జగనన్న పాలనలో చేసి చూపించామన్నారు. కరోనా కష్టకాలాన్ని ఎదుర్కొని ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు నుంచి అభివృద్ధి వరకు కార్యక్రమాలు ఎక్కడా నిలపకుండా పూర్తి చేశామన్నారు. ప్రజలందరూ జగనన్న వెంట ఉన్నారని తెలియడానికి 'సిద్ధం సభ' కు వచ్చిన ప్రజలే నిదర్శనమన్నారు. రాబోయే ఎన్నికలలో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేస్తే ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటాం ప్రజలకు దగ్గరగా ఉంటామన్నారు. కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల పాలనలో పాలించిన నాయకులు ఎవరూ నెరవేర్చని కూతలేరు బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి నార్పల ప్రజల కష్టాలను, మరియు ఈ బ్రిడ్జి పై అనేక గ్రామాలకు వెళ్ళటాని సులువుగా చేసిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

## గోవింద నామంతో మార్మోగిన కొండలు

### రథోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి కాల్వ, మాజీ ఏపీ ఐసిసి చైర్మన్ మెట్టు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండలంలోని మల్లాపురం గ్రామంలో వెలిసిన విప్లమలై శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ స్వామివారి 28వ బ్రహ్మరథోత్సవాల భాగంగా శనివారం శ్రీ స్వామివారికి గౌరవ అధ్యక్షులు రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి నిత్య కైంకర్యములు రతంగ హెూమము 11 గంటలకు మడుగుతేరు నిర్వహించారు. మడుగుతేరులో మాజీ ఏఐసీసీ చైర్మన్ మెట్టు గోవింద్ రెడ్డి దంపతులు పాల్గొనగా అనంతరం అశేష భక్తు జనుల మధ్య మేళ తాళాలతో వేదమంత్రచారణలతో జరిగిన బ్రహ్మరథోత్సవంలో మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక పూజలు ప్రార్థనలు నిర్వహించారు. మడుగు తేరు రథోత్సవం ప్రారంభ పూజలు బళ్లారి పట్టణానికి చెందిన ఆనందప్ప శెట్టి, శ్రీనివాసులు శెట్టి కుటుంబ సభ్యులు సేవాందించారు. అనంతరం ఆయన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పూజిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బీటీ తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న , కోశాధికారి జివిఎన్ నరసింహులు, ఉప కోశాధికారి ఎస్ ఆర్ ఎస్ సత్యనారాయణ, కార్యదర్శి గురు రాఘవేంద్ర, అకౌంటెంట్ వెంకటేశులు, కమిటీ సభ్యుల చిన్న తిప్పేస్వామి, గుర్నాథ్ రెడ్డి, కమలాక్షుడు రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థిగా సురేంద్రబాబు పేరు ఖరారుతో దుర్గంలో గందరగోళం

### స్థానిక నాయకులు సహకరిస్తారా లేదా అన్నది అయోమయం

### పార్టీ కోసం తప్పక పనిచేయాల్సిందే అధిష్టానం ఆదేశం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం తెలుగుదేశం అభ్యర్థిగా సురేంద్రబాబు ఎంపిక కావడం పట్ల కళ్యాణదుర్గం పట్టణంలో పార్టీ అభిమానులు కార్యకర్తలు బాణసంచా పిలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం లో అనూహ్యంగా ఏర్పడిన రాజకీయ పరిణామాల పట్ల నియోజకవర్గ ప్రజలు గందరగోళానికి గురైనప్పటికీ ఎట్టకేలకు తెలుగుదేశం అధిష్టానం అమిలినేని సురేంద్రబాబుకు తెలుగుదేశం శాసనసభ అభ్యర్థిగా పేరును ఖరారు చేయడం నియోజకవర్గం తీవ్ర చర్చనీయాంశం అయింది. అయితే సురేంద్రబాబు రాజకీయాలకు అతీతంగా ప్రజల మనోభావాలు దుస్తే సేవాభావంతో కృషి చేస్తూ ప్రజలు మనవాళ్లు పొందుతూ మరింత అభివృద్ధి కోసం కళాదుర్గం నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన తన మనోభావాలను ప్రజల ముందు ఉంచారు. తనకు తెలుగుదేశం అధిష్టానం నాపై నమ్మకం ఉంచి పార్టీ కళ్యాణదుర్గం అభ్యర్థిగా ఎంపిక చేయడం తన అదృష్టం అని అయితే దీనికి ఎల్లప్పుడూ అటు తెలుగుదేశం పార్టీకి కానీ కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలకు కానీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేయడానికి సిద్ధంగా ఉంటానని పత్రిక ప్రకటన రూపంలో కానీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేస్తున్నాను.

# కన్నుల పండువగా శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి, భూదేవి కళ్యాణం

### భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాణాంగం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో శ్రీరంగపురంలో వెలిసిన శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలు రెండు రోజులు పాటు శనివారంతో వైభవంగా ముగిశాయి. తెల్లవారుజామున శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి, భూదేవి కళ్యాణ మహెూత్సవం వేద పండితుల చేత కన్నుల పండుగ నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణం తిలకించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమం శంకరప్ప స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాహితి రెడ్డి గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# క్లెయిమ్స్ పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### • ఆదివారం సాయంత్రంలోగా ఫామ్- 7 క్లెయిమ్స్ ను పరిశీలన చేసి తమకు పంపించాలి

### • టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రత్యేక ఓటరు సవరణ జాబితా కార్యక్రమం - 2024లో భాగంగా ఫామ్- 6, 7, 8 క్లెయిమ్స్ పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఫామ్- 6, 7, 8 క్లెయిమ్స్, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు జి.వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఎన్నికల సెల్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్లెయిమ్స్ పరిష్కారంపై ఈఆర్ఓలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఫామ్- 7 క్లెయిమ్స్ పెరిగిపోయాయని, అనంతపురం అర్బన్, గుంతకల్, కళ్యాణదుర్గం, రాప్తాడు, శింగనమల, తాడిపత్రి, ఉరవకొండ, రాయదుర్గం నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక దృష్టి పెట్టి క్లెయిమ్స్ పరిశీలన చేయాలన్నారు. ఆదివారం సాయంత్రంలోగా క్లెయిమ్స్ అన్ని పరిశీలన చేసి తమకు పంపించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 18,288 ఫామ్- 7 క్లెయిమ్స్ తమకు రావాల్సి ఉండగా, ఇంకా 9 వేల క్లెయిమ్స్ వరకు తమకు రావాల్సి ఉందన్నారు. ఫామ్- 7 క్లెయిమ్స్ వెంటనే పంపించకపోతే పెండెన్సీ పెరిగిపోయే అవకాశం ఉందని, వెంటనే ఆదివారంలోగా పరిశీలన పూర్తి చేసి పంపించాలన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో పరిశీలన చేసి సీఈఓ అనుమతి కోసం పంపించడం జరుగుతుం దన్నారు. జిల్లా నుంచి సీఈఓ అనుమతి కోసం 4,405 క్లెయిమ్స్ పంపించడం జరగగా, సర్టిఫికేషన్స్ పరిశీలన జరిగి క్లెయిమ్స్ అప్రూవల్ అయి రావడం జరిగిందన్నారు. సీఈఓ కార్యాలయం నుంచి అప్రూవల్ అయ్యి వచ్చిన ఫామ్ లను జాగ్రత్తగా పరిశీలన చేసి బాధ్యతతో ఈఆర్వోలు ఓటర్ల జాబితా నుంచి తొలగించడం చేయాలన్నారు. క్లెయిమ్స్ కు సంబంధించి మండల స్థాయిలో పోలింగ్ స్టేషన్ల వారీగా రిపోర్టులను జాగ్రత్తగా పెట్టుకోవాలన్నారు. ఫామ్- 7కి సంబంధించి ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని, అంతే జాగ్రత్తగా వాటిని పరిశీలన చేయాలన్నారు. ఎక్కువ స్థాయిలో కేసులు నమోదైతే సంబంధిత బిఎల్ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు.

ఫామ్- 6 క్లెయిమ్స్ కి సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాల పరిధిలో 45 రోజులు దాటిన క్లెయిమ్స్, 30 రోజులు, 15, 7 రోజులు దాటిన క్లెయిమ్స్ కు సంబంధించి ఆయా కేటగిరీలలో ఒక్కటి కూడా పెండింగ్ ఉంచడానికి వీలులేదని, వెంటనే క్లెయిమ్స్ పరిష్కరించాలన్నారు. ఫామ్- 8 క్లెయిమ్స్ కి సంబంధించి ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ క్లెయిమ్స్ ను పరిష్కరించాలన్నారు. ఎన్నికల సన్నద్ధత సంబంధించి బస్సుల రిక్వైర్మెంట్, వాహనాలు, బ్యాలెట్ పేపర్ రిక్వైర్మెంట్, తదితర అన్ని రకాల అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ప్రతిపాదనలపై ఆర్ఓలతో చర్చించి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గాల పరిధిలో ఆర్ఓల స్థాయిలో అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, శిక్షణలు పూర్తయ్యాక వాటికి సంబంధించిన రిపోర్టులు పంపించాలని, ఇందుకు సంబంధించి సోమవారంలోగా రూట్ మ్యాప్ అందించాలన్నారు. ఆయా మండలాల పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పన ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. అనామలిస్ రిపోర్ట్, జీరో, జంక్ క్యారెక్టర్స్, మోర్ దెన్ 10 ఎలక్టర్స్ కు సంబంధించి పరిశీలన చేసే వచ్చే బుధవారంలోగా రిపోర్ట్ లు అందించాలన్నారు. బిఎల్ఓలతో ఏఈఆర్వోలు సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని, అందులో 100 శాతం మినిట్స్ రికార్డ్ చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన ఫిర్యాదులను సీరియస్ గా తీసుకొని పరిష్కరించాలన్నారు. ఫిర్యాదు వచ్చిన అనంతరం ఏ విధమైన చర్యలు తీసుకున్నారు అనేది వారికి తెలియజేసి అక్నాలెడ్జ్మెంట్ తీసుకోవాలన్నారు. స్వీప్ యాక్టివిటీలకు సంబంధించి షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గత ఎన్నికల్లో తక్కువ పోలింగ్ జరిగిన 10 పోలింగ్ స్టేషన్ల జాబితా అందించడం జరిగిందని, ఎందుకు పోలింగ్ జరగలేదు అనేది పరిశీలన చేయాలని, వచ్చే ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేలా దృష్టి సారించాలన్నారు. ఎపిక్ కార్డుల జనరేషన్ కు సంబంధించి ఒక లక్ష ఎపిక్ కార్డులు జిల్లాకు రావడం జరిగిందని, వాటిని పోస్టల్ శాఖ ద్వారా ఓటర్లకు పంపిణీ జరిగేలా చూసుకోవాలని, పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అనేది మానిటర్ చేయాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్ల రిపోర్ట్లు వెంటనే పంపించాలన్నారు.

## సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే

# వైసీపీకే ఓటు వేయాలి

### మెట్టు విశ్వనాథరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** జక్కలవడికి అంబాపురం గేనిగేరి గ్రామాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ రెడ్డి, ప్రజల బాగోగులు తెలుసుకొని, ముందుకు వెళుతూ ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ మన గుర్తు ఫ్యాను గుర్తుకు చెబుతూ 2024 ఎలక్షన్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి అఖండమైన మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డిని, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర నారాయణని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరిన మెట్టు విశ్వనాథ్ రెడ్డి జక్కలవడకి గ్రామంలో మెట్టు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ నేను ఇంటింటికి వెళ్లినప్పుడు ప్రజలు ఎంతో ఆప్యాయంగా ప్రజలు పలకరించడం జరిగిందని తెలియజేశారు. ఇంటింటికి మెట్టు కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో మళ్లీ రెండోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చాడు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు సంక్షేమ పథకాలు మళ్లీ అందరికీ అందాలంటే, జగన్మోహన్ రెడ్డి కి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు 2014లో 600 హామీలు ఇవ్వడం జరిగిందని కానీ దాంట్లో ఆరు హామీలు కూడా నెరవేర్చడం లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, మళ్లీ ప్రజలు మోసం చేయడానికి వస్తారని ప్రజలు వాళ్లకు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని, ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వై.యస్.ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కనులపండువగా రంగనాధుని రథోత్సవం



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని తోండపాడు గ్రామంలో వేలసిన శ్రీ బోలికొండ రంగనాథ స్వామి రథోత్సం శనివారం కనులపండుగగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై శ్రీదేవి, భూదేవి రంగనాధుడు ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. దేవాదాయ శాఖ ఈఓ దేవాదాసు అద్వర్యంలో అర్చకులు రవికుమార్, నవీన్ కుమార్, చేతన్ లికిల్ స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరిచారు. అనంతరం దూపదీప నైవేద్యం వేదమాత్రలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి, ఈఓ దేవాదాసు, సర్పంచ్ రక్మిణి, మాణిక్య రంగనాథ స్వామి అభివృద్ధి కమిటీ ధర్మకర్త మాకం శ్రీకాంత్. అద్యక్షుడు జి.వి రామన్ టెంకాయలు కొట్టి రథాన్ని లాగి ప్రారంభించారు. రథాన్ని లాగేందుకు భక్తులు ఏగపడ్డారు. భక్తులు రంగనాధుని నామస్మరణం చేస్తు రథాన్ని లాగారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కాగా వేకువజామున ఆలయంలో స్వామి వారికి నిత్య కళ్యాణత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరునాల సందర్భంగా అలయ పరిసరాల్లో గాజులు అట వస్తువులు, తినుబండారాలు, అంగళ్లు, ఉయాలలు, జాయింట్ విల్ వద్ద భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు, సిబ్బంది భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

**పోలీసులు భారీ బందోబస్తు :** రథోత్సవం సందర్భంగా గుంతకల్లు డియస్పీ ఆదేశాల మేరకు గుత్తి సిఐ వెంకటరామిరెడ్డి, ఏస్ఐ నబీరసూల్, యాడికి పామిడి ఏస్ఐల ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పరివేక్షించారు.

## వర్చువల్ విధానం ద్వారా నేడు హిందూపురంలో ఆసుపత్రి ప్రారంభం



పుట్టపర్తి మేజర్ న్యూస్: హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల నిధులతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభిస్తారని సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం 3:30 గంటలకు హిందూపురం ప్రభుత్వ హాస్పిటల్ నందు 23 కోట్లతో మాత శిశు కేంద్రాన్ని, హిందూపురం రైల్వే స్టేషన్ ను అమృత్ స్టేషన్ జాబితాలో చేర్చి 15 కోట్ల నిధులతో ఆధునీకరణ చేయనున్నారని కలెక్టర్ తెలిపారు. ఇప్పుడున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి దగ్గర లిఫ్ట్ సౌకర్యం,ఇంకొక ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించి దానికి ఎస్కలేటర్ సౌకర్యం కల్పించనున్నారని, డిజిటల్ కోచ్ పోసిషన్ సౌకర్యం పార్కింగ్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. పై రెండు కార్యక్రమాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి ప్రారంభిస్తారన్నారు.

## టిసి వరుణ్‌ను కలిసిన టిడిపి నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి కలిసి పోటీ చేయాలని అధినేతలు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు నిర్ణయించిన నేపథ్యంలో జనసేన టిడిపి నాయకుల కలయిక రోజు రోజుకి బలపడుతోంది. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టి సి వరుణ్ టిడిపి నాయకులతో మమేకమవుతున్నారు. ఇప్పటికే టిడిపి నిర్వహించిన పలు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. తాజాగా శనివారం స్థానిక రాంనగర్ కార్యాలయంలో టిడిపి బీసీ సెల్ నాయకులు చౌడయ్య, సీనియర్ నాయకులు దేవ రామాంజనేయులు నాగరాజు రాజు తదితరులు టి సి వరుణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అంశాల గురించి చర్చించినట్లు తెలిసింది. కార్యక్ర మంలో జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ - 2 పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు ఎస్పీ శుభాకాంక్షలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలో ఆదివారం జరుగనున్న గ్రూపు - 2 స్క్రీనింగ్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలలో సక్సెస్ అయ్యి మెయిన్స్ కు అర్హత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏదైనా ఘటనలు చోటు చేసుకున్నా... పరీక్షలకు వెళ్లొచ్చే సందర్భంలో ఏవేని ఇబ్బందులు కల్గినా అభ్యర్థులు వెంటనే డయల్-100 కు లేదా తన ఫోన్ నంబర్ 9440796800 కు సమాచారం చేరవేయాలని ఎస్పీ అభ్యర్థులను కోరారు. వెంటనే స్పందించి సహకారం అందిస్తామని తెలియజేశారు.



## పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు

**- జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ వెంకటరమణ నాయక్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మార్చి 1 నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ వెంకటరమణ నాయక్ తెలిపారు. శనివారం ఆయన నగరంలోనీ స్థానిక ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 58 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటు ఆఫీసుర్లు, కస్టోడియన్లు మరియు అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ నాయక్ ఇంటర్మీడియట్ పరీక్షలు ఒక ఇబ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని సలహాలు, సూచనలు, ఆదేశాలను చేశారు. ఈ సమావేశంలొ పరీక్షల నిర్వహణ కమిటి సభ్యులు డి. శంకరయ్య, ఎన్.యం.డి.షఫి,మరియు డి.జగన్నాథ్ పాల్గొన్నారు.



## పారదర్శకంగా వాలంటీర్ల సేవలు : ఎమ్మెల్యే



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వాలంటీర్లు పారదర్శకంగా అందిం చారని వారి సేవలు మరువలేనివని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవర ణంలో ఒడిసి, అమ డుగూరు, నల్లమా డ మండలాలకు చెందిన వాలంటీర్లకు వందనం పేరుతో ఎమ్మెల్యే వారి ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అన్ని రకాల సంక్షేమ పథకాలను నేరుగా వారి ఇంటి వద్దకు వెళ్లి సేవలందించడం ఇంత వరకు ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి వాలంటరీ వ్యవ స్థను తెచ్చి వారి ద్వారా ప్రజలకు కేవ లం అందించడం గొప్ప విషయమని వాలం టీర్లను అభినందించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా మునుపెన్నడూ లేని విధంగా ప్రజలకు ఇంటి వద్దకే అభివృద్ధి పలాలు అందించడం ద్వారా వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. అనంతరం సేవా వజ్ర, సేవామిత్రా, సేవ రత్న, ఎంపికైన వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజే శారు. ఈ కార్యక్రమం లో కన్వీనర్ మద్దే రాజు నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, ఎంపీ పీ పర్వీన్ భాను, స్థాని క సర్పంచ్ గోవిందు, టౌన్ కన్వీనర్ కృష్ణా రెడ్డి, సర్పం చులు, అగ్రి బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయ కులు, శామీర్ భాష ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, కార్యక ర్తలు, వాలంటీర్లు, ఆయా మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు వాలంటీర్లు ఉన్నారు.

## పెనుకొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సవితమ్మ

**-50వేల మెజార్టీతో గెలిచి చంద్రబాబుకు గిఫ్టగా ఇస్తా**

**-నేను లోకల్.. నీవు నాన్ లోకల్**

**-సవాల్ విసిరిన సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీ అభ్యర్థిగా సవితమ్మని ప్రకటించడంతో పెనుకొండ పట్టణంలో సవితమ్మ కార్యాలయం దగ్గర భారీ బాణాసంచా పేలుస్తూ పెద్ద ఎత్తున టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ మండలంలోని రాంపురం పంచాయతీ కొండంపల్లి, రాంపురం, మరువపల్లి గ్రామాల్లో దేవాలయంలో పూజలు నిర్వహించి కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు తండ్రి రామచంద్రారెడ్డి ఘాటు వద్ద నివాళులర్పించి అనంతరం పెనుకొండ పట్టణంలో తన తల్లి గాయత్రమ్మ ఆశీర్వాదం తీసుకొని పెనుకొండ పట్టణంలో ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఊరు వాకిలి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం దర్గా వరకు ర్యాలీతో వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు.



**చంద్రబాబుకు, లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు - సవితమ్మ**

అభివృద్ధి చేయని నియంత జగన్‌కు రోజులు దగ్గర పడ్డాయని, ఇక ఈ ఎన్నికలలో ప్రజలు టీ గ్లాసు లో టీ తాగి, సైకిల్ మీద వచ్చి తేదేపాకు ఓటు వేసి, ఫ్యాను ఫీజులు పికేసి ఆ ఫ్యానును గుజరి సామానుకు వేస్తారని పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. పెనుకొండలో వైసిపి కి వలస పక్షులు గా అప్పుడు శంకర్నారాయణ, ఇప్పుడు ఉషశ్రీ వచ్చారని, వీళు ఎక్కడి నుండో ఇక్కడికి వచ్చి ఏమి అభివృద్ధి చేయలేదని యావత్ ప్రపంచం చూసిందని, 2024 ఎన్నికలలో రాష్ట్రం అంత తేదేపా గెలుస్తుందని, పెనుకొండలో నేను 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిచి చంద్రబాబూకి బహుమతీ ఇస్తాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ జనసేన , కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ముగిసిన నాక్ పీర్ కమిటీ పర్యటన

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

అనంతపురం జేఎన్టీయూ విశ్వవిద్యాలయం లో మూడు రోజుల పర్యటన నాక్ పీర్ కమిటీ శనివారంతో ముగిసింది. ఈ సందర్భం గా కమిటీ సభ్యులు యూనివర్సిటీ, కళాశాలలోను పలు విభాగాలను పరిశీలించి సమావేశాలలో పాల్గొన్నారు. నాక్ పీర్ కమిటీ బృం దం మొదటి రోజు హైయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మెన్ ఆచార్య . కె. హేమ చంద్రా రెడ్డి , ఉపకులపతి ఆచార్య జి.వి.యస్. శ్రీనివాస రావు , రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ అద్వర్యంలో కాన్ఫరెన్స్ హాలులో సమావేశమయ్యారు. అనంతరం నాక్ ఫీర్ కమిటి బృందం మూడు గ్రూపులుగా విడిపోయి కళాశాలలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా కమిటీ వారు పరిశిలించారని ఉపకులపతి తెలిపారు. రెండవ రోజు కాన్ఫ రెన్సు హాలులో సమావేశమనంతరం యూనివర్సిటీ లోని అన్ని కార్యాలయాలలోని డైరెక్టర్ల ను అన్ని విషయాలను అడిగి, క్షుణ్ణంగా పరిశీలించారు. ఆడిటోరియమును కూడా సాధర్శించడం జరిగినది. మూడవ రోజు చివరి రోజు సమా వేశంలో డైరెక్టర్లు భోధన, భోధనేతర, విద్యార్థులతో నాక్ బృందం మఖా ముఖి సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం నాక్ బృందం పరిశీలించిన తరువాత జేఎన్టీయూ యూనివర్సిటీ, కళాశాల లో అన్ని విదాలుగా భాగున్నా యని తెలియజేశారు. ఈ సందర్భంగా నాక్ ఫీర్ కమిటీ చెప్పిన విధానం చూసి యూనివర్సిటీ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ , భోధన , భోధనేతర సిబ్బంది సంతోషం వ్యక్తం చేసి కమిటీకీ అబినందనలు తెలిపారు. ఉపకులపతి వర్శిటి వివరాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల , కలికిరి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్స్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ప్రాజెక్టులు, మోడల్స్, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా నాక్ బృందాన్ని బృంధమును ఉపకులపతి , రెక్టారు , రిజిస్ట్రార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్ , రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ , ఐక్యూ ఏసీ డైరెక్టర్ ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి , యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య వి.సుమలత , ఆచార్య ఇ. కేశవ రెడ్డి , ఆచార్య కిరణ్మయి, ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య పద్మ సువర్ణ , ఆచార్య ఎ. సురేష్ బాబు , ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి , ఆచార్య యన్. విశాలి , ఆచార్య పి. సుజాత , ఆచార్య వి. చిత్ర, అనంతపురం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి, కళాశాల హెచ్ ఓ డి లు, ఆచార్య భువన విజయ, డాక్టర్ కె. యఫ్. భారతి, డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి , డాక్టర్ కె. కళ్యాణి రాధ , డాక్టర్ దిలీప్ కుమార్, డాక్టర్ జి. మమత, అజిత, భోధన సిబ్బంది, కోఆర్డినేటర్లు, అడహాక్ సిబ్బంది, భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్ర విజయవంతం పట్ల హర్షం

**-వైఎస్ఆర్సిపి నాయకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నా తలంపుతో నాడు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ వైస్ చైర్మన్ చందమూరి నారాయణరెడ్డి నేతృత్వంలో పట్టణంలోని శివానగర్ శివాలయం దగ్గర నుండి తాడిమర్రి మండలం చిల్లవారి పల్లి కాటి కోటేశ్వర స్వామి దగ్గర వరకు కౌన్సిలర్లు పాదయాత్రను నిర్వహించారు. ఈ పాదయాత్రను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్సీపీ పార్టీ చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రను ముందుకు తీసుకెళ్లారు. తదుపరి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని ప్రభుత్వ సంక్షేమ పథకాలను నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన ఆలోచనతో, కృషితో, అహర్నిశలు రాష్ట్ర ప్రజలకు జరిగిందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తూ ఉంటే ప్రతిపక్ష పార్టీలు బురద చల్లడం సరియైన పద్ధతి కాదని ఇతవు పలికారు. తన నియోజకవర్గంలో అన్ని వర్గాల వారికి, కుల మతాల కు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా నవరత్నాల పథకాన్ని అర్హులైన వారందరికీ కూడా అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో వేలాదిమందికి ఇంటి పట్టాలను ఇవ్వడం జరిగిందని, డ్వాక్రా మహిళలకు లోన్లు, ఉపాధి హామీ పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పెనుకొండలో భగ్గుమన్న పార్థసారధి వర్గం

**-పార్టీ కార్యాలయం ఎదుట బ్యానర్లు పోస్టర్లు కాల్చివేత**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం నూతన అభ్యర్థిగా టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా సవితమ్మను కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే బికే పార్థసారధి వర్గం తమనాయకుడికి టికెట్ కేటాయిం చకపోవడంతో నాయకులు, కార్యకర్తలు ఆగ్రహించి పెనుకొండ టిడిపి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఫ్లెక్సీలను పోస్టర్లను నడిరోడ్డు పైన కాల్చివేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తమ నాయకుడు 30 సంవత్సరాలుగా కష్టపడినందుకు చంద్రబాబు నాయుడు పార్థసారధికి గుర్తింపు ఇవ్వలేదని కార్యకర్తలు తమ నాయకుడు దృష్టికి కూడా చెప్పకుండా వేరే వారికి టికెట్ ఇవ్వడంపై తీవ్రంగా మండిపడ్డారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సీనియర్ నాయకుడు కేశవయ్య, మాజీ ఎంపీపీ జిల్లా నాయకురాలు సుబ్బ రత్నమ్మ, తదితర జిల్లా నాయకులు, మండల నాయకులు ముకుమ్మడిగా రాజీనామా చేశారు. తమ నాయకుడు కి న్యాయం జరిగేంత వరకు మా పోరాటం నిర్వహిస్తామని నాయకులు పేర్కొన్నారు. బికే వర్గ నాయకులు పాల్గొని బీకే పార్థసారథి జిందాబాద్, చంద్రబాబు, నారా లోకేష్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి వర్గ నాయకులు పాల్గొన్నారు.

# 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ సెల్వియా సాల్మన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మార్చి మూడవ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ. సెల్వియా సల్మాన్, పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్ నాయక్, డాక్టర్ స్రవంతి, యుపిహెచ్సి మెడికల్ ఆఫీసర్లు శ్వేత, ప్రియాంక, చంద్రకళ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్జీవో హొమియో డిప్యూటీ డి ఎం ఎన్ హెచ్ ఓ. సెల్వియా సాల్మన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సేల్వియా సాల్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి మూడవ తేదీ నుండి దేశవ్యాప్తంగా 0-5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ, తప్పక పల్స్ పోలియో చుక్కలను వేయాలని తెలిపారు. మొత్తం పట్టణంలో 67 పల్స్ పోలియో బూత్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ బూత్ కేంద్రాల్లో అనుకూలంగా ఉన్న పిల్లలందరికీ కూడా తప్పక ఈ టీకాలు వేయించాలని తెలిపారు. తల్లిదండ్రులు గమనించి, పిల్లలను తీసుకొని వెళ్లి పోలియో చుక్కలను వేయించుకోవాలని తెలియజేశారు. తదుపరి నాల్గవ ఐదవ తేదీలలో ఇంటింటికి తిరిగి, పూర్తి దశలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్లు, సి ఓ లు, ఎంవో అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మానవతను చాటుకున్న ఎమ్మెల్యే సోదరులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వారి తమ్ముడు కేతిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి తమ మానవతా దాతృత్వమును చాటుకున్నారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని మల్లా కాలువ గ్రామంలోని శ్రీ సీతారామ దేవాలయ అభివృద్ధి పనులకు 3 లక్షల రూపాయలు, మండల పరిధిలోని నేలకోట గ్రామానికి చెందిన వడిత్య శీనా నాయక్ ఇటీవల విద్యుత్ షాక్తో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని సందర్శించి, 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని 28వ వార్డులో మసీదు ఆవరణములో గదుల నిర్మాణం కోసం 20 వేల రూపాయల నగదును కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి చేతులమీదుగా నగదును (మొత్తం రూ. 3,40,000) అందజేశారు. ఆర్థిక సహాయం పొందిన వారు ఎమ్మెల్యే సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ



**రామగిరి మేజర్ న్యూస్:** బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రోగ్రాంలో భాగంగా శనివారం రామగిరి మండలంలోని ఎంసీ పల్లి పంచాయతీలోని గరిమెకులపల్లి గ్రామంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నారాయణ చౌదరి నాయకత్వంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు ప్రతి ఇంటి ఇంటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి కృషి చేయాలన్నారు. .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తదితరులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటగడ్డపెద్దమ్మ అమ్మవారికి మైక్ సెట్ వితరణ



**ధర్మవరం మేజర్ న్యూస్** తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ధర్మారంలోని కోటగడ్డ పెద్దమ్మ అమ్మవారి కి మైక్ సెట్ అందజేశారు. ఈ మైక్ సెట్ ను శనివారం మాఘ పౌర్ణమినీ పురస్కరించుకొని పూజలు చేసి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ పూజలు స్థానిక ఆలయ పూజారి రాంప్రసాద్ స్వామి పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అందజేసిన ఈ మైక్ సెట్ ను ప్రతినిత్యం ఉదయం సాయంత్రం సుప్రభాత భక్తి పాటల తో అలరింప చేస్తామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి ధర్మాచార్యులు నక్కల వెంకటేశు మాట్లాడుతూ ఈ దేవాలయానికి వచ్చి పరిశీలించిన తర్వాత ఉపన్యాసాలకు భజనలు నిర్వహించడానికి మైక్ సెట్ ఉపయోగకరంగా ఉంటుందన్న ఉద్దేశంతోనే తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీ ద్వారా మైక్ సెట్ ను అందజేసేలా కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రొల్ల దేవప్రసాదు, నారాయణప్ప, వెంకటేష్ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై అవగాహన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్పివిఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్2 ప్రత్యేక శిబిరం 2వ రోజులో భాగంగా శనివారం శిరగంవాండ్ల పల్లి గ్రామములోని రోడ్లను శుభ్రపరచి మరియు డ్రైనేజీ కాలువలు క్లీన్ చేయడం జరిగింది. గ్రామంలోని ప్రజలకు పర్యావరణం మరియు పరిశుభ్రత మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం, ఎన్ఎస్ఎస్ పిఓ బాలమోహన్, కళాశాల అధ్యాపక బృందం జునైద్ బాషా, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన సదస్సు



**చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గల దామాజి పల్లి గ్రామంలో శనివారం నాడు టింబక్టు ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహహింస, తాగుడు గురించి ఒక నాటక రూపంలో ప్రదర్శించడం జరిగింది. అనంతరం నాటకంపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గోరంట్లలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి సవితమ్మను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో గోరంట్ల పట్టణంలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బస్ స్టాండ్ సర్కిల్ వద్ద కు చేరుకొని బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, నిమ్మల శ్రీధర్, బాలకృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కందికుంటను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### – ఇంటింటా ప్రచారంలో కందికుంట యశోదా దేవి



కదిరి, మేజర్ న్యూస్ :కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, టిడిపి ఇంచార్జ్ కందికుంట వెంకటప్ర సాద్ ను త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కందికుంట యశోదాదేవి ఓటర్లను అభ్యర్థించారు. కదిరి పట్టణంలోని 20వ వార్డులో మూడవరోజు శనివారం కందికుంట యశోద దేవి ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేయడం జరుగుతుందని ఓటర్లకు వివరిం చారు. కందికుంట వెంకటప్రసాద్ గత 20 సంవత్సరాలుగా కదిరి నియోజకవర్గంలోని ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మరింతగా ప్రజల అభివృద్ధికి పాటుపడతారని పేర్కొన్నారు. కందికుంట యశోదా దేవి ప్రచార పర్వంలో పెద్ద సంఖ్యలో మహిళల శాతం పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తున్న కందికుంట యశోదా దేవికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. కార్యక్రమంలో మహిళా నాయకురాలు పర్వీన్ భాను, ఇతర నాయకురాలతో పాటు కాటం మనోజ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి



కదిరి , మేజర్ న్యూస్: తలుపుల మండల పరిధిలోని పూతల వాండ్లపల్లి పంచా యతీ నాయనవారి పల్లి గ్రామంలో గత కొన్ని నెలలుగా విద్యుత్ అంతరాయం ఏర్పడి తాగునీటి సమస్య నెలకొంది. నేటి కోసం గ్రామస్తులు పడుతున్న ఇబ్బం దులను శనివారం స్థానిక సర్పంచ్ పెద్ది నాయుడు కదిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బుల్ దృష్టికి తీసుకురావడం జరిగింది. తక్షణమే స్పందించిన ఆయన భవిష్యత్తులో గ్రామం లో తాగునీటి సమస్య తలెత్తకుండా విద్యుత్ సరఫరాకు అవసర మయ్యే పరికరాల కోసం రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. తక్షణమే స్పందించి తమ సమస్య పరిష్కా రానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూ ల్ అహమ్మద్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎండి ఇస్మాయిల్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌ల తనిఖీ..



రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని పోలింగ్ స్టేషన్ 100 నుండి 111 వరకు గల అగ్రహారం ,మల్ల సముద్రం ,బీజీ హళ్లి, జీర్గేపల్లి ,మల్లీన మడుగు ఎచ్ టీ హళ్లి ఎం రాయపురం హునిసేకుంట, పోలింగ్ స్టేషన్లను సందర్శించి పోలింగ్ స్టేషన్లోని వసతులు అయిన విద్యుత్ సరఫరా త్రాగునీటి సదుపాయం మరియు మరుగుదొడ్లు , మొదలగు ఏర్పాట్లను సెక్టోరియల్ అధికారి శ్రీధర్ పరిశీలించారు . పోలింగ్ స్టేషన్లో ఇంకా చిన్నపాటి మరమ్మతులు సదుపాయాలు కల్పించాల్సి ఉన్న ప్రధానోపాధ్యాయుల కు యుద్ధ ప్రాతిపదికన పాఠశాలలో ఏ గ్రాంటు అందుబాటులో ఉంటే ఆ గ్రాంట్ ను ఉపయోగించి ఏర్పాట్లను పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మండలంలోని గ్రామాల్లో సందర్శించారు ఓటింగ్ పై అవగాహన కల్పిస్తూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛ వాతావరణం లో తమ ఓటుని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.అలాగే ప్రజలను , గ్రామ సర్పంచులను గతంలో ఎక్కడైనా హింసాత్మక సంఘటనలు జరిగి ఉన్నాయా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలం లోని ఆర్. డీ. టీ. సంస్థ అధ్వర్యంలో శనివారం బీజీ హళ్లి గ్రామం నందు గ్రామం మహిళలకు మహిళ దినోత్సవం పురస్కరించుకొని వేడుకలనుఘనంగా నిర్వహించారు . మహిళలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు కూడా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీటీ సంస్థ చైర్మన్ తిప్పేస్వామి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నందు సంస్థ సిబ్బంది క్లస్టర్ కమ్యూనిటీ ఆర్గనైజర్ కీర్తి, సెక్టార్ టీమ్ లీడర్ బాలయ తదితరులు పాల్గొన్నారు.



# మడకశిర టిడిపి అభ్యర్థిగా డాక్టర్ సునీల్ కుమార్

### – సమిష్టిగా విజయం సాధించుకుందాం : డాక్టరు సునీల్, ఈరన్న



మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా డాక్టర్ సునీల్ కుమార్ ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు శనివారం ప్రకటించారు. తెదేపా అభ్యర్థి ని సునీల్ పేరును ఖారారు చేసి ప్రకటించడంతో మడకశిరలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు , ఆయన అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి అభ్యర్థి సునీల్ కుమార్, తో పాటు మాజీ ఎమ్మెల్యే ఈరన్న పూలమా లలు వేసి నివాళుల ర్పించారు. ఈ సంధర్భంగా ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్నలు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్రలో భాగంగా రాబోవు ఎన్నికల్లో యువతకు అధిక ప్రాధాన్యత కల్పించాలన్న ఉద్దేశంతోనే మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు సునీల్ కు టికెట్ రావడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాక్షస పాలన సాగుతోందన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి జనసేన కమిటీలు రాష్ట్రంలో అత్యధిక స్థానాలలో విజయం సాధించి అధికారం చేపట్టి అభివృద్ధికి వారదులు అవుతారని పేర్కొన్నారు. 2014లో తండ్రి ఈరన్న ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సునీల్ రాజకీయ రంగ ప్రవేశానికి మార్గం సుగము అయినట్లు తెలుస్తున్నది. 2019లో తండ్రి ఈరన్న ఎమ్మెల్యేగా ఓడిపోవడంతో తండ్రి బాటలో నడుస్తూ ఆయన వెంట పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూవచ్చారు. ముఖ్యంగా ఇటీవల ఏడాది కాలంగా అతను టికెట్ కోసం ముమ్మరంగా ప్రయత్నం చేయడమే కాకుండా పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ టిడిపి అధినేతల వద్ద సత్ సంబంధాలు కొనసాగిస్తూ చివరికి పార్టీ అభ్యర్థిత్వం సాధించారు. గతంలో ఎమ్మెల్యేగా ఈరన్న పనిచేసిన కాలంలో కోర్టు తీర్పు నేపథ్యంలో పదవీకాలం ముగిసే ఆరు నెలలకు ముందు ఎమ్మెల్యేగా డిస్ క్వాలిఫై కావడంతో అతనిపై అధిష్టానం సానుకూలంగా ఉన్న నేపథ్యంలోనే తిరిగి ఈరన్నకే టికెట్ ఇస్తారని ఈ ప్రాంత వాసులు భావించారు. ఇదిలా వుండగా టికెట్ కోసం పలువురు పోటీపడిన తరుణంలో అధిష్టానం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న సంకల్పంతో ఈరన్న తనయుడు 33 సంవత్సరాలు డాక్టరు సునీల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ సాధించడం విశేషం.

# గెలవబోయేది మనమే.. వచ్చేది మన ప్రభుత్వమే!

**– పట్నం పంచా యతీలో ఇంటింటా ప్రచారంలో కందికుంట**

**– కందికుంటకు భారీ స్వాగతం పలికిన నాయకులు, ప్రజలు**



కదిరి, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో మనం గెలవబోతు న్నామని వచ్చేది మన టీడీపీ ప్రభుత్వమే అని కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కదిరి రూరల్ మండలంలోని పట్నం పంచాయతీలోని పట్నం గ్రామంలో ఎమ్మె ల్యే అభ్యర్థి కందికుంట చేపట్టారు. కందికుంట రాక సందర్భంగా గ్రామస్తులు,టిడిపి నాయకులు గ్రామ శివా రులోని గజమాల వేసి స్వా గతం పలకగా.. మహిళల హారతులు పట్టారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించా లని ఓటర్ల ను ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ఓటర్లను కోరారు. అనంతరం గ్రామస్తుల ఉద్దేశించి కందికుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ పంచాయతీలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అలాగే పట్నం గ్రామంలో ఉన్న పోలీస్ స్టేషన్ను ధర్మవరం ఎమ్మెల్యే తరలించుకుపోయారని, ప్రభుత్వం వచ్చిన వెంటనే తిరిగి పట్నం పోలీస్ స్టేషను పట్నం గ్రామంలోని ఏర్పాటు చేసేలా చర్యలు తీసు కుంటామన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా తలుపుల, గాండ్లపెంట,ఎంపీ కుంట మండలాలకు నీరు తరలించడంలో కుంటుపడిందని, ఆరోజు పట్నం చెరువుకు సైతం మీరు రావడానికి కాలువ గట్ల ను పెంచడం జరిగిం దని అది కూడా మన మే చేశామన్నారు. పట్నం ప్రజలకు సైకిల్ గుర్తు అంటే ఎంతో మక్కువ అని.. వచ్చే ఎన్నికల్లో సైకిల్ స్పీడ్ పెంచాలని కోరారు. సీఎం జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్స రాల కాలంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఆయన ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామన్నారు. అన్నారు. టిడిపి పాలనలో ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా అందించారని, అలాగే ఇమాములు, మౌజనులకు వేతనాలు ఇవ్వడం జరిగిందని, దుల్హాన్ పథకం కింద పేద యువతకి పెళ్లి ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సర కాలంలో దుల్హాన్ పథకం హూసే లేదని.. ఎన్నికల దగ్గర పడటంతో మళ్ళీ దులహన్ పేరుతో మోసం చేస్తున్నారని, అందులో 10వ తరగతి పాసై ఉండా లని నిబంధనలు పెట్టి అర్హులకు మండి చేయి చూపారని విమర్శిం చారు. తెలుగుదేశం పార్టీపై, 20 సంవ త్సరాలుగా తోడుగా ఉన్న నాయకుడిగా, మీ సమస్యలు తెలిసిన వ్యక్తిని తాను అని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మీ సమస్య లన్నీ పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## లేపాక్షిలో గడపగడపకు మన ప్రభుత్వం

లేపాక్షి మేజర్ న్యూస్ : లేపాక్షి లో శనివారం సాయంత్రం వైసీపీ నాయకులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు మేలు చేసే జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా మీరందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు వేణు రెడ్డి , జెడ్పిటిసి సభ్యుల శ్రీనివాసరెడ్డి ,మండల కన్వీనర్ నారాయణస్వామి, వైయస్ ఎంపీపీలు అంజన్ రెడ్డి ,లీలావతి , గ్రామ సర్పంచ్ ఆది నారాయణ ,కో ఆప్షన్ సభ్యులు బషీర్ , నాయకులు ద్వారకనాథరెడ్డి ,చలపతి, ఇర్ఫాన్ ,మాధవరెడ్డి, నిస్సార్ బోర్ల అంజన్ రెడ్డి శ్రీనివాసులు, మోహన్ , నరసప్ప ,తిప్పన్న, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి

### – మండల మైనార్టీ కన్వీనర్ షేక్ ఖాదర్ భాష

నల్లచెరువు, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీనీ మండ లంలో బలోపేతం చేసేందుకు శాయ శక్తుల కృషి చేస్తామని మండల మైనార్టీ కన్వీనర్ షేక్ ఖాదర్ భాష అన్నారు. తన పై నమ్మకం ఉంచి మం డల మైనార్టీ సెల్ లో అవకాశం కల్పించి నందుకు పార్టీలోని ధన్య వాదములు తెలిపారు. మాజీ పీసీసీ అధ్యక్షులు సాకే శైలజానాథ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షానవాజ్ చేతులు మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఏపి కాంగ్రెస్స్ అధ్యక్షురాలు షర్మిల మ్మ, మాజీ మంత్రి వర్యులు రఘువీరా రెడ్డికి, రాష్ట్ర నాయ కులు గిడుగు రుద్రం రాజు, జిల్లానియోజక వర్గ నాయకులు ధన్య వాదాలు తెలిపారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశా భావం వ్యక్తం చేశారు.



# విద్యుత్ కోతలు నివారించాలని రైతుల ధర్నా..

## – 4 గంటల పాటు రోడ్డుపై బైటాయించిన రైతులు – లో ఓల్టేజీ నివారణకు కృషి : జడ్పిటిసి శివ శంకర్ రెడ్డి



**అమడగూరు, మేజర్ న్యూస్ :** విద్యుత్ కోతలు పరిష్కరించి రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతులు ధర్నా చేపట్టారు. శని వారం మండల కేంద్రం లోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రోడ్డు పై బైటాయించి దాదాపు నాలుగు గంటల పాటు దర్నా చేశారు. విద్యుత్ సమస్యలు పరిషకరిం చకపోతే సబ్ స్టేషన్ ఎదుటే పురుగుల మం దు తాగడానికి సిద్దప డటంతో పోలీసులు పురుగుల మందును లాక్కోని పడేశారు. దీంతో విద్యుత్ సమ స్యలు పరిష్కారించే వరకు ఇక్కడ నుండి కదిలేది లేదని బిష్మిం చుకొని కుర్చు న్నారు. లక్షల రూపాయలు పెట్టు బడులు పెట్టి పంటలు సాగుచేస్తే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఆత్మహత్య లు చేసుకోవల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధి కారులు నిర్లక్ష్యంతో విద్యుత్ లోఓల్టేజి కారణంగా బోరు మోటర్లు కాలిపోతు న్నాయన్నారు.విద్యుత్ సమస్యలపై సిబ్బందికి ఎన్నిసార్లు పోన్ చేసిన స్పందించరన్నారు.అంతేకాక వేలాపాల లేని విద్యుత్ సరఫరా వల న పంటలు ఎండిపో తున్నాయని వాపో యారు. విద్యుత్ సిబ్బంది రైతుల సమ స్యలు పరిష్కరించ కుండా మధ్యాహ్నం అయ్యే సరికి కర్ణాటక రాష్ట్రం బిళ్లూరుకి మద్యం తాగడానికి వెల్లిపోతారన్నారు. అలాగే గతంలో మోటర్లుకు 9 గంటల విద్యుత్ ఇవ్వాల న్నారు. 7 గంటల విద్యుత్ సరఫరాలో కూడా సక్రమంగా ఇవ్వాలని కోరారు. విద్యుత్ సిబ్బంది పనితీరు పై ఉన్న తాధికారులు స్పం దించి చర్యలు తీసుకో వాలని కోరారు.చివరికి ఏఈ చంద్రనాయక్ 2 గంటలకు వచ్చి రైతులకు సర్దిచెప్పి విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుం టానని సూచించారు. అలాగే చినగానిపల్లి, కస్సముద్రం పీడర్లు లోడ్ ఎక్కువగా వుం డటంతో సమస్య వుం దన్నారు. రెండు మూడు రోజుల్లో లోడు కెపాసిటీ ఏర్పాటు చేసి ఎక్కడ సమస్యలు లేకుండా చూస్తామ న్నారు. అంతేకాక రైతు లు పంటలు త్రీ పేస్ సప్లే కూడా ఎప్పటి కప్పుడు సమాచారం ఇస్తామని తెలిపారు. దీంతో రైతులు దర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో రైతులు శివశంకర్, లోకేష్ రెడ్డి, మంజునాథ రెడ్డి,నగేష్ రెడ్డి, లక్ష్మినారాయణ, చెన్నకేశవ, చంద్రాయప్ప, ఈశ్వరప్ప, వెంకటరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**లో వోల్టేజ్ నివారణకు కెపాసిటీ బ్యాంకు ఏర్పాటు చేస్తాం – జడ్పిటిసి శివశంకర్ రెడ్డి**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం పరిత పిస్తున్నారని, రైతుల ను ఆదుకునేందుకు ఎన్ని కోట్లు అయినా ప్రభుత్వం వెచ్చిస్తుం దని జడ్పిటిసి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. ధర్నా చేస్తున్న రైతులను ఉద్దేశించి జడ్పిటిసి శివశంకర్ రెడ్డి మాట్లా డుతూ మండల కేంద్రం లో సబ్ స్టేషన్లో వోల్టేజ్ కారణంగా అప్పుడప్పుడు విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని. శాశ్వతంగా పరిష్కారానికిలో వోల్టేజ్ పరి ష్కారానికి ప్రభుత్వం రూ 25 లక్షల రూపాయలు వెచ్చించి కెపాసిటర్ బ్యాంకు ను మంజూ రు చేసిందని. కెపాసిటీ బ్యాంకు ను అమరిస్తే శాశ్వతంగా నోవోల్టేజ్ సమస్య తీరుతుం దన్నారు. రెండు, మూడు రోజుల్లోగా కెపాసిటీ బ్యాంకును ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.


జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# ఆగ్రహావేశాలతో ఊగిపోయిన గుండుమల వర్గం

## – పార్టీ పదవులకు మూకుమ్మడిగా రాజీనామాలు..
## – పార్టీకి కష్టపడ్డ నేతకు అధిష్టానం నమ్మించి, ముంచేసింది..



**మడకశిర మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గం అభ్యర్థి ఖరారు విషయంలో అదిష్టాన నిర్ణయాన్ని జీర్ణించుకోలేని ఎమ్మెల్సీ గుండుమల వర్గం అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. అది నుంచి పార్టీ కి అన్నీ తానె అయ్యి అండగా నిలిచి, కార్యకర్తలకు వెన్నుదన్ను నిలబడి, పాలక వైకాపా నేతల అరాచకాలకు తెలుగు తమ్ముళ్ళు బలికాకుండా అడ్డుగా నిలిచి పార్టీ బలోపేతంకు పాటు పడుతూ వస్తున్న తమనేత గుండుమలకు అదిష్టానం నమ్మించి మోసం చేసిందని ముక్తకంఠంతో ఆరోపించా రు.మడకశిర టిడిపి అభ్యర్థిగా డాక్టర్ సునీల్ ను అధినేత ప్రకటించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉంటున్న గుండుమల వర్గం ఆగమేఘాలపై శనివారం గుండుమల నివాసంకు చేరుకున్నారు. ఈ హఠాత్ పరిణామాన్ని ఊహించని గుండుమల వర్గం నేతలు మూకుమ్మడిగా తమ పార్టీ పదవులకు రాజీనామాకు సిద్ధపడ్డారు. తొలుత జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు న్యాయవాది రాధాకృష్ణ , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్, జిల్లా కురుబ సాధికార సమితి కన్వీనర్ గోవిందప్ప,, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, పట్టణ కన్వీనర్ మనోహర్, తదితర నేతలు మూకుమ్మడిగా పదవులకు రాజీనామా చేశారు. అధిష్టానం పిలుపు నిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలోనే అగ్రస్థానం లో నిలిపి ఆదర్శంగా నియోజకవర్గ కేంద్రంగా ముందుండి నడిపించిన మా నేత గుండుమల తిప్పేస్వా మి ప్రతిపాదించిన నేతకు ఇవ్వకుండా చంద్రబాబు వంచించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ అలాంటప్పుడు పార్టీ కేవలం కార్యక్రమాలు నిర్వహించ డానికి నమ్మించి ఎందుకు మమ్మల్ని బలి చేశారు అంటూ ప్రశ్నలు సంధించారు. మా నేతే అన్ని కార్యక్రమాలు ముందుండి నడిపించారని అమరావతిలో కితాబులు ఎందుకు ఇచ్చారు అంటూ అగ్రహావేశాలతో ఊగిపో యారు. ముందుంది ముసళ్ళ పండుగ ఎన్నికల బరిలో ఇండిపెండెంట్ అభ్యర్థిని నిలబెట్టి విజయం కైవసం చేసుకుని చంద్రబాబు ప్రతి పాదించిన అభ్యర్థికి బుద్ధి చెబుతామని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తా రు. వాడి వేడి ఆరోపణలు పలువురు గుప్పిస్తుండగా గుండుమల నివాసం ముందర ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు వున్న ఫ్లెక్సీని చించి పలువురు తమ నిరసన వ్యక్తం చేశారు. ఇదిలా వుండగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే ఈరన్న ,తనయుడు సునీల్ మరికొద్ది మంది అనుచరు లతో గుండుమల తిప్పేస్వామి నివాసం వద్దకు రాగా మాజీ ఎమ్మెల్సీ వర్గీయులు ఇంటి గేటు వేసి లోనికి రానివ్వకుండా అడ్డుకోవడంతో వారు వెను తిరిగి పోడం విశేషం.



# బహిరంగ సభను విజయవంతం చేయండి

## – మాజీ పీసీసీ అధ్యక్షులు సాకే శైలజనాథ్

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ఈనెల 26న అనంతపురంలో జరగబోతున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ పిసిసి అధ్యక్షులు శైలజనాథ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శనివారం విలేకర్ల సమా వేశంలో మాజీ పిసిసి అధ్యక్షులు శైలజనాథ్ మాట్లాడుతు..ఈ నెల 26 వ తేదీ అనంతపురంలో గల జూనియర్ కాలేజి లో 3గంటలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సభ అనంతపురం నుండి ప్రారంభం అవుతుండ నన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు షర్మిల రెడ్డి, సి. డబ్ల్యూ సి సభ్యులు రఘువీరా రెడ్డి, పాల్గొంటారన్నారు. ఈ సభ ద్వారా దేశ వ్యాప్త కాంగ్రెస్ పార్టీ యొక్క మేనిఫెస్టోను మల్లికార్జున ఖర్గే రిలీజ్ చేయడం జరుగు తుంద న్నారు. సింగనమల నియోజకవర్గం నుండి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు బండాలపల్లి ప్రతాప్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,మండల కన్వీనర్ ఓబిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ వనమాల, నాగరాజు, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# వైభవంగా మాగోడు రంగనాథ స్వామి జలధి ఉత్సవం..

## – ఉత్సవంలో మొక్కలు తీర్చుకున్న లక్షలాది మంది భక్తులు

**రొళ్ల, మేజర్ న్యూస్ :** మండలానికి సమీపంలో కర్ణాటక రాష్ట్రము శిర తాలూకా మాగోడు గ్రామంలో వెలసిన కంభద రంగనాథ స్వామి వారి జలది ఉత్సవాన్ని శనివారం ప్రాతః కాలాని కేశాస్త్రోక్తంగా అత్యంత భక్తి శ్రద్దలతో గ్రామం చెరువులో వైభవంగా నిర్వహించారు.స్వామి వారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేకంగా వివిధ రకాల పూలు, బంగారు, వెండి ఆభరణాలతో అలంకరణ చేసి దేవాలయం మాడ విధులా గుండా ఊరేగింపుగా చెరువు లోకి తీసుకెళ్లి గంగ స్నానం తో జలది ఉత్సవం చేశారు..ఉత్సవానికి ఆంధ్ర నుండి గాకా కర్ణాటక నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని జలది నీటిని తల మీద పోయించుకుని ప్రత్యేక పూజలు చేయిం చి మొక్కులు తీర్చుకు న్నారు . ఆదివారం గరుడ వాహనోత్సవం, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు పూల రథోత్సవం నిర్వహిం చనున్నారు.





# సుధాకర్ గురూజీ ఆధ్వర్యంలో నేడు యోగా శిక్షణ తరగతులు

**అనంతపురం కల్చరల్ మేజర్ న్యూస్:** నగరం లోని మొదటి రోడ్ లో ఉన్న శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో సుధాకర్ గురూజీ ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులు, పరిచయ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి ఒత్తిడితో కూడిన ప్రస్తుత జీవన శైలి వలన చాలావరకు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న వారికి ఇది ఒక చక్కటి అవకాశం అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.



# పౌర్ణమి గరుడ సేవ సమాజ సంక్షేమం కొరకే!

**- ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతినెల నిర్వహించే పౌర్ణమి గరుడ సేవలు సమాజ సంక్షేమం కొరకేనని ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారిని అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్ లు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ ఈ పూజలు నిర్వహణ భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రతినెల నిర్వహించే పౌర్ణమి గరుడ సేవలో దాతల సహాయ సహకారంలోనే జరుగుతోందని తెలిపారు. తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో జరిగే విధంగా సాంప్రదాయ పద్ధతిలో ధర్మవరం పట్టణంలో కూడా పౌర్ణమి గరుడ సేవను సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరణ గావించారు. తదుపరి గరుడసేవ వాహనంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ను గరుడసేవలో ఆసీనులు చేసి, స్వామివారిని పట్టణ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గరుడ సేవ, ఉభయ దాతలైన పురోహితులు పంచాంగం సరసా దత్తు మూర్తి, సౌందర్యలహరి, కుమారుడు కాశీ విశ్వనాథ్ కుటుంబ సభ్యులను చైర్మన్ అర్చకుల ద్వారా వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ అందరిని ఘనంగా సత్కరించారు. అనంతరం దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నమయ్య సేవా మండలి ద్వారా పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం చేసిన అన్నమయ్య సంకీర్తనలు భజనలు దీంతోపాటు గోదా రంగనాథ మహిళా మండలి వారు నిర్వహించిన కోలాటం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కుండా చౌడయ్య, ఆలయ పాలక సభ్యులు తోపాటు పోరాళ్ల పుల్లయ్య, పోరాళ్ల పద్మావతి, వారి శిష్య బృందం, ఆలయ సిబ్బంది మల్లికార్జున, మేనేజర్ రామశాస్త్రి, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసిపి ఓటమితోనే రాష్ట్ర భవిష్యత్తు

**-బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమితోనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం ధర్మవరం పట్టణంలోని 25వ వార్డులో బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొని ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎంత మేరకు లబ్ధి పొందుతారు అదేవిధంగా తమ పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందో వివరించారు. మునిసిపల్ మాజీ చైర్మన్ గోపాలకృష్ణ మాట్లాడుతూ సైకో జగన్ కు ఒకే ఒక్కసారి నమ్మి ఓటు వేసినందుకు మన భవిష్యత్తును చీకటిలో కలిపేసారని ఆయన విమర్శించారు. ఐదేళ్ల కాలంలో అన్ని రకాల రాష్ట్రం వెనుకబడిపోయిందన్నారు. కనీస నిత్యవసర సరుకులే కాకుండా సిమెంటు కంకర ఇసుక భారీగా పెరిగి సామాన్యునికి సొంతింటి కలగా మారిపోతోందన్నారు. కరెంటు బిల్లులు ఏకంగా తొమ్మిది సార్లు పెంచి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు మంచి రోజులు మళ్లీ చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చూడటం వల్లనే సాధ్యమవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమలను తీసుకురాకపోగా ఉన్న పరిశ్రమలను తరిమి కొట్టడం వల్ల నిరుద్యోగ సమస్య ప్రజ్వరిల్లుతోందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ ను గెలిపించడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా టిడిపి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయడం వల్లనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరిచే సుధాకర్, గడ్డం కుల్లాయప్ప, బీమినేని ప్రసాద్ నాయుడు, గడ్డం సూరి, చీమల రామాంజి, క్లస్టర్ రామాంజనేయులు, కండే గంగాధర్, శ్రీనివాసులు, రవి, పూజారి పోతలయ్య, అమర్నాథ్, కృష్ణ, చిరంజీవి, జనార్ధన్, హెూటల్ సూరి, స్వర్ణకుమారి మున్ని శారద మీనాక్షి అఖిల, అయ్యాబి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు అందుకున్న షిరిడి సాయిబాబా



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో వెలిసిన శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయిబాబా కు కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వివిధ ఆభరణాలతో, వివిధ పూలలతో అలంకరించిన వైనం భక్తాదని విశేషంగా ఆకట్టుకుంది. తదుపరి శిరిడి సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు సూరి ప్రకాష్, డైరెక్టర్ల ఆధ్వర్యంలో దాదాపు 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో భక్తాదులు పూజలతో పండుగ నెలకొన్నది. అనంతరం సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రతిరోజు దాదాపు 150 మందికి అన్నదాన కార్యక్రమం ఉంటుందని, ప్రతి గురువారం 300 మందికి పైగా అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం దాతలు భక్తుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని వారందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరనారాయణ, రామలింగయ్య, టి సి. నాయుడు, జె. సూర్యనారాయణ, హేమంత్ కుమార్, ఆలయ వాలంటీర్లు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న వాసగిరి మణికంఠ

**- జనసైనికుడు యుగంధర్ అన్న కొడుకుకి పరామర్శ**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం జనసైనికుడు యుగంధర్ అన్న కొడుకు గత కొద్ది సంవత్సరాలుగా మానసికంగానూ, శారీరకంగానూ ఎదుగుదల లేకపోవడంతో అనేకమంది డాక్టర్లను సంప్రదించిన ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో, మెరుగైన చికిత్స కోసం మరియు అబ్బాయి సంరక్షణ, సహాయార్థం ఒకసారి అబ్బాయిని పరామర్శించాలని జనసైనికుడు యుగేందర్ జనసేన పార్టీ గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ వాసగిరి మణికంఠ ను కోరగా ఆయన శనివారం వారి ఇంటికి వెళ్లి ఆ అబ్బాయి స్థితిగతుల గురించి ఆరా తీసి పరామర్శించి, తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం చేసి భవిష్యత్తులో మెరుగైన చికిత్స ఇప్పించడానికి తన వంతు సహకారం అందిస్తానని భరోసానిచ్చారు. అనంతరం వాసగిరి మణికంఠ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అయినా యుగంధర్ అన్న కొడుకుని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించి సంరక్షించాలి అని మనవి చేశారు. అలాగే జనసైనికులు, జనసేన నాయకులు కూడా మన కుటుంబ సభ్యుల్లో ఒకరైన యుగంధర్ కుటుంబానికి తోచిన సహాయం అందించి మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ సీనియర్ నాయకులు ఆటో రామకృష్ణ, కసాపురం నంద, సుబ్బయ్య, కత్తుల వీధి అంజి జనసైనికులు అనిల్ కుమార్, మంజునాథ్, రానా, పరుశు, సూరి తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య నాగార్జున ఓపెన్ యూనివర్సిటీ పై చర్యలు తీసుకోండి

**- ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శివ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములో ఉన్నటువంటి ఓపెన్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పై చర్యలు గైకొనాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు శివ తెలిపారు. ఇందులో భాగంగా ఆడివో కార్యాలయములోని ఏవో అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు పత్రిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఓపెన్ యూనివర్సిటీ వారు ఎటువంటి నిబంధనలు పాటించకుండా పరీక్ష ఫీజు అంటూ వేలాది రూపాయలు దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఓపెన్ డిగ్రీకి ఒక సంవత్సరానికి 6000 నుంచి 7000 రూపాయలు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. కానీ విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేయడం దారుణము కాదా అని వారు ప్రశ్నించారు. అదేవిధంగా మెయింటెనెన్స్ ఫీజు 3000 నుంచి 5000 రూపాయలు వసూలు చేయడం పద్ధతి కాదని తెలిపారు. అంతేకాకుండా పరీక్ష గదిలో హాల్ టికెట్ ఉన్నవాళ్లు రాయకుండా ఇతరులతో రాపించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. వేరే విద్యార్థులతో పరీక్ష రాసేందుకు కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, మురళి, జాబి, ప్రవీణ్, ప్రకాష్ ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## హలో మాదిగ - చలో గుత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- జిల్లా ఉపాధ్యక్షుడు భూదప్ప**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** హలో మాదిగ చలో గుత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మందకృష్ణ మాదిగ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరెడ్డి భూదప్ప, జిల్లా సహాయ కార్యదర్శి గజ్జల రామాంజనేయులు, పట్టణ గౌరవ అధ్యక్షులు శివప్రసాద్, అధ్యక్షులు పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 28న ఉదయం 11గంటలకు అనంతపురం జిల్లా గుత్తి లోని సీతారా కళ్యాణ మండపంలో ఉమ్మడి జిల్లా కార్యకర్తల విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కామరాజు, నర్సింహులు, నితీష్ కుమార్, పూజారి పెద్దన్న, చంద్రశేఖర్, కీర్తన్ రామ్మూర్తి పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్య సేవలు చేయడం దైవ సేవతో సమానం

**- శ్రీ సత్య సాయి భజన మండలి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు వైద్య సేవలు చేయడం దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి భజన మండలి వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్ట ణంలోని పాండురంగ స్వామి దేవాలయం ఆవరణములో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. దాదాపు 300 మందికి వైద్య చికిత్సలను అందించి, ఉచితంగా మందులను అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు, భక్తాదులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం వైయస్సార్ కానుక సంక్షేమ పథకాలపై వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుబ్బరాజు మాట్లాడుతూ వైయస్సార్ పెన్షన్ కానుక ఈ బీసీ నేస్తం వైఎస్ఆర్ చేయూత తదితర అంశాలపై వివరించారు. అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు సాయిశ్రీ, హరిత, వెంకటనారాయణ, దస్తగిరి, శివ రుద్ర, హరిబాబు, సాయిరాం, రామ్మోహన్, హేమంత్, అమర్నాథ్, శీనప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పండి

**– జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రజలతో మమేకమవుతూ జనంలోకి జనసేన అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జి టి.సి.వరుణ్ విస్తృతంగా వెళుతున్నారు. అనంతపురము ఐదవ రోడ్ లోని టీస్టాల్‌లో ఆయన స్థానిక ప్రజలతో మాటామంతి నిర్వహించారు. డివిజన్లో నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజలతో చర్చించారు. వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. జనసేన టిడిపి పార్టీలను ఆదరించి గెలిపిస్తే ప్రజా ప్రభుత్వంలో అనంత నగరాన్ని ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతానని వరుణ్ పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఓటు ద్వారా తిప్పి కొట్టి జనసేన టిడిపి ప్రజా ప్రభుత్వ స్థాపనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఐదవ రోడ్డు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, మైనార్టీ నాయకులు ఎస్.నజీర్, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సిద్ధూ, అవుకు విజయకుమార్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాషా, నగర కార్యదర్శులు లాల్ స్వామి, కుమ్మరి మురళి, అంజి, సంపత్, వెంకటరమణ, ఆకుల అశోక్ మరియు నాయకులు ఎంసీ.బాలన్న, రహీం భాష, డాలర్ మధు, లక్ష్మన్న, భూపతి, రమణ, చాంద్ భాషా, ముత్యాల రెడ్డి, బళ్లారి అనిల్, వంశీ, పవన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి..

**– అనంతపురంలో జరిగే సభను జయప్రదం చేయండి**

**– కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. లయన్ కాసింఖాన్**



**కదిరి, మేజర్ న్యూస్ :** విభజన తో నష్టపో యిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు లయన్ ఖాసీం ఖాన్ అన్నారు. శనివారం కదిరి పట్టణంలోని రోడ్లు భవనాలు అతిథి గృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఖాసీం ఖాన్ మాట్లాడుతూ లౌకిక వాదం కోసం దేశంలోని పేద ప్రజలకోసం వారి అభవృద్ధి కోసం కృషి చేస్తున్న పార్టీ ఏదైనా ఉందంటే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.గతంలో రాష్ట్ర విభజన సమయంలో నష్టపో యిన రాష్ట్రానికి మేలు జరగాలనిరాష్ట్రానికి ప్రత్యేక హెూదా అమలు చేస్తామని పార్లమెంట్ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ మాటిచ్చిందని గుర్తు చేశారు. ఆ తరువాత ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందడంతో అదికా రంలోకి వచ్చిన బీజేపీ ఆ హామీని పూర్తిగా విస్మరించినట్లు ఆరో పించారు. తిరుపతి లో ప్రధాని నరేంద్ర మోడీ వెంకన్న సాక్షిగా హెూదా తో పాటు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేస్తా మని చెప్పారని, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారని విమర్శించారు. రాష్ట్రానికి మేలు జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్య మని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నేడు అనంతపురం లో జరిగే కాంగ్రెస్ పార్టీ సభకు ఏఐసీసీ జాతీ య అధ్యక్షులు మల్లి కార్జున కార్గే ఏఐసీసీ అధ్యక్షురాలు షర్మిళ, రఘువీరారెడ్డి తదిత రులు విచ్చేస్తారని కదిరి నుండి పెద్ద ఎత్తున హాజరై సభను విజయ వంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మసీదు నిర్మా ణానికి చాంద్ బీ మెమోరియల్ ట్రస్ట్ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు లయన్ ఖాసింఖాన్ మసీద్ నిర్మాణం కు 75 వేల రూపాయలు విరాళం మసీదు కమిటీ సభ్యులకు అందజేశారు . ఈ సందర్భంగా లయన్ ఖాసింఖాన్ మాట్లా డుతూ తాను చిన్నత నంలోనే పేదరికం తో జన్మించానని పేదల కష్టాలు తాను స్వయం గా చూశానని తన తల్లి పేరిట పేదలకు సేవా చేయాలన్న తలంపుతో తన తల్లి యొక్క జ్ఞాపకార్థం గత 20 సంవత్సరాల క్రితం చాంద్బి మెమోరియల్ ట్రస్టు నెలకొల్పి ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నానని పేదల కోసం పేద వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తానని దేవుని ఆశీస్సులతో ఊపిరి ఉన్నంతవరకు తమ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసా గిస్తానని చెప్పారు. పేదలకు ఏ కష్టం వచ్చినా తాను ఉన్నాడంటూ భరోసా నిస్తూ ప్రజల పక్షాన వారికి అండగా నిలచడంలో లయన్ ఎప్పుడు ముందు వరుసలో ఉంటాడని అన్నారు. సమావేశంలో నచ్చు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 27న ఛలో విజయవాడకు తరలిరండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉద్యోగ ,ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 27 న తలపెట్టిన చలో విజయవాడకు పెద్దఎత్తున ఉపాధ్యాయులు తరలి రావాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి జార్జ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో జరిగిన సమావేశంలో జార్జ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం లో నిర్లక్ష్యం వహించిందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి పురుషోత్తం మాట్లాడుతూ ఐఆర్ కు తిలోదకాలిచ్చి 5 నెలల తర్వాత నేరుగా పిఆర్ సి ప్రకటిస్తామని అసంబద్ధమైన మాటలు చెబుతున్నారని, ఒకవైపు సమస్యలు పరిష్కారం చేయడానికి సానుకూలంగా ఉన్నామని చెప్తూనే , నాయకులు ధర్నాకు రాకుండా నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. ఈ సమా మావేశంలో జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్యవర్గ సభ్యులు సుజాత, శివశంకర్ రెడ్డి, దౌలత్ ఖాన్, తేజరాగిణి, చాంద్ బాషా , పాల్గొన్నారు.



# వైసిపి ప్రభుత్వంలో పేదలపై నిత్యవసర సరుకుల ధరాభారం

**– జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైసిపి ప్రభుత్వం పేదలపై నిత్యవసర సరుకుల భారం మోపిందని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ధ్వజమెత్తారు. శనివారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 36వ రోజు 39వ డివిజన్ లోని లక్ష్మి నగర్ లో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ఈసందర్భంగా ఆమె దృష్టికి వచ్చిన పలు అంశాలను ప్రస్తావిస్తూ ఈ వైకాపా ప్రభుత్వ హయాంలో పేద,మధ్యతరగతి ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన లేక పెరుగుతున్న నిత్యావసర వస్తువులను కొనలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత ప్రభుత్వ హాయంతో పోల్చితే ప్రస్తుత వస్తువుల ధరలు మూడు రెట్లు పెరిగాయన్నారు. దీనికి తోడు ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం అందిల్సాల్సిన బ్యాల్లు, చక్కర మొదలగు నిత్యవసర వస్తువులను ప్రజలకు అందించకుండా కేవలం బియ్యం మాత్రమే అరకొర ఇస్తు.. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అంటూ.. దయచేసి ప్రజలు ఈ విషయాలన్నీ గమనించి జనసేన టీడీపీలకు ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# సబ్ స్టేషన్‌కు ఏఈని నియమిస్తారా..?

**– ఇన్చార్జితోనే సరిచేస్తారా? – ఇబ్బందులు పడుతున్న రైతన్నలు**

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో గార్లదిన్నె విద్యుత్ వినియోగదారులు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ శాఖ గార్లదిన్నె సబ్ స్టేషన్ గత 9 నెలలుగా ఏఈ పోస్టు భర్తీ చేయకపోవడంతో విద్యుత్ సమస్యలు పరిష్కా రానికి నోచుకోవడం లేదని , ప్రజలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు సెక్షన్ ఏఈ 9 నెలల కిందట బదిలీ కావడంతో ఆయన స్థానములో ఎవరినినియమించలేదు. దీంతో సింగనమల విజయ్ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఆయన ఏఈ కార్యాలయంలో వినియోగదారులకు అందుబా టులో ఉండకపోవడంతో విద్యుత్ సమస్యలపై వచ్చిన ప్రజలు ఎక్కడికి వెళ్లాలో.. ఎవరిని కలవాలో.. తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ ఫ్మారర్లు ఏర్పాటు, ఎస్టిమేషన్ వేయడం, బిల్లులు వసూలు చేయడం, మెటీరియల్ డ్రా చేయడం, కొత్త మీటర్లు పంపిణీ చేయడం, సర్వీసులను రిలీజ్ చేయడం, మీటర్లను మా ర్చడంతో పాటు పర్యవేక్షణ చూసు కోవాల్సిన బాధ్యత ఏఈపై ఉంది. స్టేషన్ ఏఈ పోస్టు ఖాళీగా ఉండడంతో రైతులు ప్రజలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈనెల 16వ తేదీ కల్లూరు విద్యుత్ సబ్టేషన్ ఎదుట ఇల్లూరు రైతుల నిరాశన కార్యక్రమం చేపట్టారు. ఇల్లూరు కల్లూరు పరిసరాల ప్రాంతాల్లో వ్యవసాయ తోటలకు విద్యుత్ సరఫరా సమయపాలన చేస్తున్నారని రైతన్న లో అగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్తి సరైన సమయం కేటాయించకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. దింతో రైతులు ప్రజలు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖఉన్నతాధికారులు చర్యలు తీసుకొని గార్లదిన్నె సబ్ స్టేషన్కు ఏఈ పోస్టును భర్తీ చేసి విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.

# ఎడిఫై వరల్డ్ స్కూల్ ఫ్లెక్సీలను తొలగించాలి

**– మున్సిపల్ కమిషనర్ మేఘ స్వరూప్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు విజ్ఞప్తి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే నగరంలో ఎడిఫై వరల్డ్ స్కూల్ సంస్థ ముందస్తుగా ఏర్పాటుచేసిన ప్రచార ఫ్లెక్సీలను తొలగించాలని అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ మెఘా స్వరూప్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రమణయ్య, కుల్లాయిస్వామి మాట్లాడుతూ ఎడిఫై వరల్డ్ స్కూల్ కు అనుమతి లేకపోయినప్పటికీ నగరంలో కొన్ని యాడ్స్ సంస్థలతో మాట్లాడుకొని ప్రచార ఫ్లెక్సీలు వేయడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. ఆకర్షణీయమైనటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి లక్షల రూపంలో విద్యార్థుల తల్లితండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే నగరంలో ఏర్పాటుచేసిన ఎడిఫై వరల్డ్ స్కూల్ ఫ్లెక్సీలను కార్పొరేట్ విద్యాసంస్థల ఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంత రాయుడు ,నగర అధ్యక్షులు మంజునాథ్, నాయకులు ప్రేమ, ప్రశాంత్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# యాసిన్ సూరా ఫొటోలు పంపిణీ..

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :**ముదిగుబ్బ మండల కేంద్రంలోని పాతూరు లో గల ముస్లిం కుటుం బాలకు శనివారం టీడీ పీ మైనార్టీ నాయకులు యాసిన్ సూరా ( ఖురాన్‌లోని ఒక భాగం) ఫొటోలను శనివారం కుటుం బాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భం గావారు మాట్లాడుతూ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరా మ్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల క్లస్టర్ ఇన్చారి తుమ్మల మనోహర్, అమీర్ భాష,షబ్బీర్, బషీర్, దాదావలి , అబ్బు, అజ్మీర్, రామాం జి, ప్రతాప్, పుల్లప్ప, చిన్న వెంకటే ష్, నందా తదితరులు పాల్గొన్నారు.



# మీ కష్టసుఖాల్లో తోడుగా ఉంటా..

## – కార్పెంటర్స్, టింబర్స్ ఆత్మీయ సమావేశంలో వైసిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై శనివారం మున్సిపల్ పరిధిలోని కొలిమి బజార్ టిడిపి నాయకులు ఆ పార్టీ నీ వీడి వైఎస్ఆర్ సీపీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ సమక్షంలో చేరారు. అనం తరం కార్పెంటర్స్, టింబర్స్ ఏర్పాట్లు చేసిన ఆత్మీ య సమావేశానికి ముఖ్య అతిథిగా మక్బుల్ అహ్మద్ హాజర య్యారు. వారు మాట్లాడుతూ గతంలో మా సొంత వ్యాపా రమైన ఆయిల్ మిల్ నిర్వహించిన స్థలంలో ఆత్మీయ సమా వేశం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబం మైనారిటీ లకు ఇచ్చే ప్రాముఖ్యతను ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్తకు వివరించాలని కోరుతు న్నాను. ముస్లింల పక్ష పాతి వైయస్ రాజశే ఖర్ రెడ్డి అని, ముస్లిం లకు 4శాతం రిజర్వే షన్ల కల్పన వల్ల నేడు మైనార్టీలు అత్యంత స్థానాల్లో ఉన్నార న్నారు. మైనారిటీల అభివృద్ధి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యం తెలిపారు. వైఎస్సా ర్సీపిలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకు అండ గా ఉంటానని పేర్కొ న్నారు. టింబర్స్ అసోసియేషన్ సభ్యుల కష్టనష్టాలలో తోడుగా ఉంటా ను. ఏ సమ యంలో సహాయ సహ కారాలు కావాలన్నా అందించ డానికి సిద్ధం గా ఉంటానని వారికి భరోసా కల్పించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిని చేయ డానికి ప్రతి ఒక్కరు శాయ శక్తులా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను (బిఎస్ మక్బూల్ అహ్మద్ ), హిందూపురం పార్ల మెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి షాకీర్, రాష్ట్ర సీఈసీ సభ్యుల పూల శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎస్ఎండి ఇస్మాయిల్, వజ్ర భాస్కర్ రెడ్డి, బత్తల వెంకటరమణ, సాదత్ అలీఖాన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వేమల ఫర్హానఫయాజ్, మున్సి పల్ కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జటాయువు ఘాట్ ఆవరణలో పార్క్ ఏర్పాటు చేస్తాం

## – లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్



లేపాక్షి మేజర్ న్యూస్:– జటాయు ఘాట్ ఆవరణంలో పార్క్ ను ఏర్పాటు చేస్తామని లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు.మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయ సమీపంలో బింగిపల్లి వద్ద గల జటాయు ఘాట్ ఆలయం దాదాపు పది సంవత్సరాలు క్రితం పునరుద్దీకరణ పనులు మొదలు పెట్టగా అర్థాంతరంగా ఆగిపోవడంతో ఆవరణ ప్రాంగణమంతా ముళ్లపదలు,పిచ్చి మొక్కలతో నిండిపోయింది.అయితే కొద్ది రోజుల క్రితం నూతనంగా లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.కమిటీ చైర్మన్ గా చోళ సముద్రం గ్రామానికి చెందిన కరణం రమా నందన్ ను ఎంపిక చేయడం జరిగింది. ఆయన బాధ్యతలు స్వీకరించిన వెంటనే మొట్టమొదటిగా జటాయు ఘాట్ అభివృద్ధికి పూనుకున్నాడు. ఇటీవల తన సొంత నిధులతో జటాయు గాట్ ఆవరణాన్ని శుభ్రం చేయించారు. జటాయు గాట్ ప్రదేశాన్ని శనివారం నాడు ఆయన సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జటాయు ఘాట్ ఆలయ ప్రాంగణం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, సందర్శకులను ఆకర్షించే విధంగా అద్భుతమైన పార్కును ఏర్పాటు చేస్తామని,విద్యుత్ పనులు,పర్యాటకులకు మంచినీటి సౌకర్యం కల్పిస్తాం అన్నారు. జటాయు సమాధి అభివృద్ధికి నిధులు కేటాయించాలని టీటీడీ అధికారులను కోరడం జరిగిందన్నారు.అతి తొందరలోనే పర్యాటకులు సందర్శనకు అనుకూలంగా జటాయు ఘాట్ ను తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నాడు.

# మోడల్ స్కూల్ జెడిని కలిసిన ఏడిపిఎస్ఏ నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కడప ప్రాంతీయ విద్యా సంయుక్త సంచాలకులు గా దాదాపు 5 సంవత్సరాలు , అనంతపురం జిల్లా ఇన్చార్జి జిల్లా విద్యాశాఖాధికారి గా పని చేసి ప్రైవేట్ స్కూల్స్ సమస్యలు ను ఎప్పటికప్పుడు పరిష్కరించి అందరి మన్ననలు పొందిన , ఉన్నతాధికారులు తో మెప్పు పొంది ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ యం. వెంకట కృష్ణారెడ్డి శనివారం అంతపురంకు విచ్చేసిన సందర్భంగా ఏ డి పి ఎస్ ఏ సంఘం నాయకులు శనివారం పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వరలక్ష్మి, ఏ డి పిఎస్ఎ గౌరవ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి రామచంద్ర, వ్యవస్థాపక సి ఆర్ ఓ రవిచంద్ర రెడ్డి, నగర గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, నగర అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, రఫీ తదితరులు పాల్గొన్నారు.



# రేపు బహిరంగ సభను జయప్రదం చేయండి

## – కన్వీనర్ అంజినప్ప



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైస్ షర్మిలమ్మ జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 26 న అనం తపురం లో నిర్వహిం చే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల కన్వీనర్ అంజనప్ప కోరారు. ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సి డబ్ల్యూ సి రఘువీరా రెడ్డి, అధ్యక్షులు రుద్రం రాజు లతో పాటు పలువురు రాష్ట్ర జాతీయ నాయకులు హాజరవుతున్నారని మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్ర ఎన్నికల ఎస్సీ సహ ప్రముఖ్‌గా ఎన్నికైన మందల శాంతకుమార్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ఎన్నికల ఎస్సీ సహ ప్రముక్ గా మందల శాంత కుమార్ శనివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శాంత కుమార్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి , ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, బీజేపీ రాష్ట్రప్రధానకార్యదర్శి బిట్రా వెంకట శివ నారాయణ, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయ రంగంలో డాక్టరేట్ పొందిన రైతుబిడ్డ గీతాంజలి

## – యూపి గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకున్న గీతాంజలి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వలించెర్లోపల్లి గ్రామా నికి చెందిన ఆది నారాయణ, ఉమా దేవిల కుమార్తె గీతాంజలి ఈ నెల 21న ఉత్తరప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఆనంద్ బి పటేల్ చేతుల మీదుగా వ్యవసాయ రంగా పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉత్త రప్రదేశ్ రాష్ట్రం మీరట్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి విశ్వవి ద్యాలయంలో 2020– 23 సంవత్సరాలకు కీటక శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎం సింగ్ ఆధ్వర్యంలో పీహెచ్డీ పూర్తి చేశారు. ఉత్తరప్రదేశ్ ప్రధాన వ్యవసాయ పని అయి న ఆవాల పంట సాగులో రైతులు ఎదు ర్కొనే ప్రధాన సమస్య పేనుబంక పురుగుపై చేసిన పరిశోధనలు గాను ఆమెకు డాక్టరేట్ లభించింది. ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవి ద్యాలయంలో గీతాం జలి బీఎస్సీ ఎంఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశారు. ప్రస్తుతం గుం టూరు లోని వడ్లమూ డి విజ్ఞాన విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. గీతాంజలి తండ్రి ఆది నారాయణ వ్యవసా య సాగు నిర్వహిస్తుం డగా తల్లి ఉమాదేవి ముదిగుబ్బలో కిరాణా దుకాణం నిర్వహిస్తు న్నారు. పంట సాగులో రైతుల ఎదుర్కొనే ఇబ్బందులు సమస్య లు, చీడ పీడల బాధ వంటివి వాటికి తాము గురి అయ్యామని, ఆ సందర్భంలో రైతుల ఎదుర్కొనే బాధను తాము ఎదుర్కొన్నా మన్నారు. రైతులకు ప్రధాన సమస్య అయి న చీడపీడల నివారణ కోసం తమ కూతురు పరిశోధన చేసి వ్యవసాయ రంగంలో డాక్టర్ పొందడం ఎంతో ఆనందంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు. గీతాంజలి డాక్టరేట్ పట్టాను అందుకోవడం పై మండల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

# అల్లా మార్గం ఆచరణీయం..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అల్లా మార్గం ఆచరణీయమని బెంగళూరుకు చెందిన ప్రముఖ మౌలానా సగిర్ అహ్మద్ తెలిపారు. అనంతపురం నగర శివారులోని రుద్రంపేట లో ఉన్న మదర్సా ఏ దారుల్ ఉలూమ్ అరబియా లో శనివారం మధ్యాహ్నం ఖురాన్ ను పూర్తిచేసిన విద్యార్థుల సన్మాన కార్యక్రమానికి నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగాజ్ ఘర్ రిజ్వాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానాలు ముజం మిల్ సాహెబ్, ఇష్తికా అహ్మద్ మోహసిన్ లు మాట్లాడుతూ ఇస్లాం మతం శాంతిని బోధిస్తుందని ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరు దువా ఆచరించాలని కోరారు. రానున్న రంజాన్ మాసంలో అధిక శాతం దైవ చింతనలో ఉండాలని కోరారు. ఖురాన్ ను పఠించాలని కోరారు. నేటి సమాజంలో ఇతరులపై ప్రేమ దయ జాలి కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ఇసాక్ మద్దని తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంవిఐ



నల్లచెరువు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుండీ ఆలయ శుద్ధి, అభిషేకాలు, అర్చ నలు, ప్రత్యేక పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యాలు సమర్పిం చారు. కదిరి ఎంవిఐ వరప్రసాద్ శనివారం స్వామి వారినీ దర్శించు కొని తీర్థ ప్రసాదాలు అందు కున్నారు. కమిటీ సభ్యులు శాలువాలు కప్పి స్వామి వారి చిత్ర పటాన్ని అందించి ఘనంగా సన్మానిం చారు.అనంతపు రంకి చెందిన అశోక్ కుమార్, లక్ష్మిశోబా కుటుంబ సభ్యులు కుర్చీల కొనుగోలుకు లక్ష రూపాయలు విరాళంగా అందజే శారు. పలు ప్రాంతాలు నుండి బక్తాదులు విచ్చేసి స్వామి వారినీ దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణం శ్రీ రామనామ స్మరణతో మారు మోగాయి. కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచ్ హైటెక్ రమ ణ, వనం గంగిరెడ్డి పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌లు పరిశీలన

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల తహశీల్దార్ రవికు మార్ శనివారం మండ ల వ్యాప్తంగా విస్తృ తంగా పర్యటిం చారు. త్వరలో జరగనున్న త్వరలో ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు, పాఠశాల లును ఆయన పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నతపా ఠశాల యందు పోలింగ్ కు అవసరం అయ్యే సదుపాయా లను పర్యవేక్షించి సలహాలు సూచనలు అందించారు. రెవెన్యూ సిబ్బంది స్వామి, హెడ్ మాస్టర్ విజయ లక్ష్మి, శ్రీనాథ్ రెడ్డి, సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.





## కందికుంట సమక్షంలో 70 కుటుంబాలు పార్టీలోకి చేరిక

కదిరిటౌన్ , మేజర్ న్యూస్ :పట్టణ సమీపంలోని కుమ్మరమండ్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతానికి చెందిన 70 కుటుంబాల వారు వైసీపీని వీడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో పార్టీలోకి చేరారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమ యం లో మరింతగా తెలు గుదేశం పార్టీలోకి వలసలు ఊపందు కున్నాయి. పార్టీలో చేరిన వారందరికీ కందికుంట వెంకటప్రసాద్ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, మీరంతా తెలుగుదేశం పార్టీలోకి చేరడం సంతోషం గా ఉందని పేర్కొన్నారు. మీ ఆశయాన్ని మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానని తెలియ జేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాలకృష్ణ విజయానికి హిందూపురంలో తిరుగులేదు..

### – లేపాక్షి టిడిపి నాయకులు

లేపాక్షి మేజర్ న్యూస్: తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం నాడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి జాబితా విడుదల చేశారు. ఈ జాబితాలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేరు ప్రకటించడంతో లేపాక్షిలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక



ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ అత్యధిక మెజార్టీతో విజయం సాధించి యాట్రిక్ కొడతాడని, బాలకృష్ణ విజయానికి హిందూపురంలో తిరుగులేదని, ప్రజల మనసులో ఎమ్మెల్యే బాలకృష్ణకు ప్రత్యేక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడని. అభివృద్ధి అంటే బాలయ్య ,బాలయ్య అంటే అభివృద్ధి అన్నారు. అనంతరం మిఠాయిలు పంచుకుని జై బాలయ్య జై జై బాలయ్య ,జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేసుకుంటూ బస్టాండ్ ఆవరణలో పటాసుల పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా లేపాక్షి జనసేన నాయకులు మాట్లాడుతూ హిందూపురంలోటిడిపి జనసేన కూటమి ఘన విజయం సాధిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, టిడిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి , సిటీ ఆంజనేయులు , మండల బీసీ సెల్ నాయకులు రవి, మైనార్టీ నాయకులు షేక్షావలి, డైరీ శ్రీరామప్ప, డిష్ మంజు, చంద్ర , బుల్లెట్ రవి ఎన్బికె మూర్తి, జనసేన బాలాజీ గౌడ్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకుల్లో ఆనందోత్సవాలు

రొళ్ల, మేజర్ న్యూస్ : టీడీపీ మడకశిర నియోజకవర్గం వర్గం అభ్యర్థి గా సునీల్ కుమార్ ను ప్రకటించిన నేపథ్యం లో శనివారం రొళ్ల మండల కేంద్రం లో ఆనందోత్సవాల మధ్య సంబరాలు చేసుకున్నారు. బాణా సంచా కాల్చి చిందులు తొక్కారు.తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి పార్టీల పొత్తుల కార్యక్రమంలో భాగంగా మడకశిర నియోజకవర్గం టిడిపికి కేటాయించగా ఆ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మడకశిర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు సునీల్ కుమార్ అభ్యర్థిగా ప్రకటించడంతో ఆ పార్టీ నాయకులు ఆనందోత్సాహాలతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు సునీల్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపి తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని 160 సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కుంచిటి ఒక్కరిగా రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప, జిల్లా కార్యదర్శి రవిభూషణ్, రామన్న, మండలం నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## బుదిగుమ్మలో కన్నుల పండుగగా

# శ్రీ హనుమంతరాయ స్వామి రథోత్సవం..

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదిగుమ్మలో శ్రీ ఆంజనేయస్వామి తిరునాళ్లలో భాగంగా శ్రీ శోభకృత్ నామ సంవత్సరం మాఘ శుద్ధ చతుర్దశి శనివారం శ్రీ హనుమంతరాయ స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా శనివారం వేకు జామున గంగపూజ, గోపూజ శ్రీవారికి శుద్ధోదక పంచామృత అభిషేకంలు అలంకరణ కుంకుమార్చన పుష్పా రచన శ్రీవారి దర్శనం నివేదన తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించడం జరిగింది. సాయంత్రం ప్రదోషకాల పూజ శ్రీవారి పల్లికి సేవ గరుడస్తంభ దీపారాధన నిర్వహించి అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు స్వామి వారి విగ్రహ మూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి అలంకరించిన రథోత్సవంలో ఉంచి రథోత్సవముల లాగడం జరిగింది. ఈ తిరుణాలలో చుట్టుపక్క గ్రామాల నుంచే కాక కర్ణాటక రాష్ట్రం నుంచి అనేక భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని రథం లాగుటలో పోటీపడి రథం లాగడం జరిగింది. ఈ పూజా కార్యక్రమలు పూజారిజ్ఞానేశ్వర్ స్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జడ్పిటిసి కె. మమత త్రిలోక్ రెడ్డి సర్పంచ్ రామకృష్ణమ్మ, ఎంపీటీసీవీర బోమన్న, ఎంపీటీసీ ప్రభావతమ్మ, ధర్మకర్త తిమ్మారెడ్డి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త ఈశ్వరమ్మ, సలహాదారుడు జయ చంద్రశర్మ, పూజారి వాసుదేవరావు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ కార్యనిర్వహణ అధికారి శోభ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ, ఏఎస్ఐలు రాందాస్, దేవదాస్, పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశారు.



## బూదగవి సూర్యనారాయణ స్వామి

# ఆలయ హుండీల ఆదాయం రూ.1.54లక్షలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చారిత్రాత్మక బూదగవి సూర్యనారాయణ స్వామి వారికి రథసప్తమి పురస్కరించు కొని భక్తాదులు హుండీల్లో సమర్పించిన కానుకలను లెక్కించినట్లు సమూహ దేవాలయాల కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులు రెండు హుండీ ల్లో స్వామికి సమర్పించిన నగదు ను శనివారం పెన్నహోబిలం ఆలయ కార్యనిర్వాణాధికారి పర్యవేక్షణలో లెక్కించారు. ఉరవకొండ అర్బన్ సీఐ తిమ్మయ్య, వీఆర్వో కృష్ణ కాంత్, గ్రామస్తుల సమక్షంలో స్వామివారి రెండు హుండీలను తెరచి లెక్కించగా రూ.1,54,029లు చొప్పున ఆలయానికి ఆదాయం సమకూరింది. ఈ మొత్తం 14 నెలలపాటు (2023 జనవరి 7వ తేదీ నుంచి 2024 ఫిబ్రవరి 24 తేదీ వరకు) ఆలయ హుండీల్లో భక్తులు నగదును కానుకల రూపంలో స్వామికి సమర్పించినట్లు ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది నాగరాజు, మారుతి ప్రసాద్, గ్రామస్తులు ధనుంజయ, ఉపసర్పంచ్ ఎర్రి స్వామి,



వన్నూరు స్వామి, తిప్పే స్వామి, నాగేంద్ర, లింగన్న, రామాంజనేయులు, మల్లికార్జున, గోవిందు, ఎర్రి స్వామి, అర్చకులు ప్రకాష్ స్వామి, బసవరాజు స్వామి, శివ స్వాములు పాల్గొన్నారు.

# వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

### – ఏపీ మోడల్ స్కూల్స్ జెడి వెంకట కృష్ణారెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఏపీ మోడల్ స్కూళ్లలో టెన్త్ ,ఇంటర్ చదువుతున్న విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఆయా ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులకు జెడి మార్తాల వెంకటకృష్ణారెడ్డి సూచించారు. శనివారం నగరంలోని ఆర్ డి టి ఆడిటోరియంలో జోన్ 4 లోని మోడల్ స్కూళ్లలో పదో తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థుల సన్నద్ధం పై ఆయన ప్రిన్సిపల్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా గణితం, సైన్సు, ఆర్థిక శాస్త్రంలో వెనుకబడి ఉన్నారని, అలాంటి విద్యార్థులను గుర్తించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఉత్తీర్ణత అయ్యేలా చొరవ తీసుకోవాలని ప్రిన్సిపల్స్ కు తెలియజేశారు. విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక అధ్యయన తరగతులు నిర్వహించాలని, విద్యార్థుల పురోగతిని అంచనా వేయడానికి నిరంతరం స్లిప్ టెస్ట్ నిర్వహించి, అదేరోజు మూల్యాంకనం చేసి విద్యార్థులకు అందజేయాలన్నారు. విద్యార్థులకు స్కూళ్లలో ఏ సమస్యలున్న వెంటనే వారితో తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని బి వరలక్ష్మి, ఏడి నాగరాజు, రాష్ట్ర సీబీఎస్ఈ కోఆర్డినేటర్ శ్రీలత, ఏఎంఒ, ఏఏఎం ఓ లు ధర్మ కుమార్, శరత్, సత్యసాయి జిల్లా ఎడి రామకృష్ణ, డిసిఇబి పురుషోత్తం బాబు తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా, భాజపా ప్రభుత్వాలను ఇంటికి సాగనంపుతాం..

**– 26న అనంతపురంలో ఎన్నికల శంఖారావ భారీ బహిరంగ సభ**
**– సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పిలుపు**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఏపీలో వైయస్ జగన్ నేతృత్వంలోని వైకాపా, దేశంలో ప్రధాన నరేంద్ర మోడీ సారధ్యంలోని భాజపా ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో వైకాపా, భాజపా లను ఇంటికి సాగనంపేందుకే సిపిఐ, సిపిఎం తో కలిసి కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బ్యాళ్ళ ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ తెలిపారు. శనివారం సిపిఎం పార్టీ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో వైకాపా, దేశంలో భాజపా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలన్న లక్ష్యంతో మూడు పార్టీలు నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా అనంతపురం కేంద్రంగా ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరవుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో భాజపా, రాష్ట్రంలో వైకాపా రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేసినట్లు చెప్పారు. భాజాపా ప్రభుత్వం విజన హామీల్లో ఏ



ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తు బాగు చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ వామపక్షాలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు నాయకులు పేర్కొన్నారు. అనంతపురంలో ఈ నెల 26న తలపెట్టిన భారీ బహిరంగ సభకు ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సోనియా సీనా, కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు అబ్బాస్, వజ్రకరూరు మండల పార్టీ అధ్యక్షులు పందికుంట శ్రీకాంత్ వర్మ, రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై అవగాహన

విడపనకల్లు, మేజర్ న్యూస్ : విడపనకల్లు మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై శ్రీనివాసులు కళాశాల బృందం అవగాహన కల్పించారు. వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎఆర్‌టి మందులు, ఎపిఎస్ఎసిఎస్ ఎపిపి, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి ప్రజలలో శ్రీనివాసులు కళాజాత బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విడపనకల్ మెడికల్ ఆఫీసర్ రాజేంద్ర, కమ్మయ్య, లింక్ వర్కర్ స్కీమ్ నుండియమ్ దివ్యభారతి మరియు ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడానికి పవన్ పార్టీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : చంద్రబాబు నాయుడును రాష్ట్ర ముఖ్యమంత్రిని చేయడానికి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ పెట్టారని, తన పార్టీకి సొంత అజెండా ఏమీ లేదని వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య విమర్శించారు. టిడిపి, జనసేన పొత్తులో భాగంగా శనివారం ఆ పార్టీ అధినేతలు ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటించడంపై శనివారం పైలా నర్సింహయ్య వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి ,జనసేన పొత్తులో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటనతో ఆయా నియోజకవర్గాలలో టికెట్లు ఆశించిన పార్టీ నాయకుల అనుచరులలో అసంతృప్తి పెరిగిపోయి టిడిపి అధినేత చిత్రపటాలు, పార్టీ జెండాలను కాల్చి తమకు అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆ రెండు పార్టీల మధ్య టికెట్లు అందని అభ్యర్థులు వైసీపీ లోకి చేరేందుకు క్యూ కడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు హయంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించలేదన్నారు. చంద్రబాబు కోసమే పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని, రాష్ట్ర ప్రజల కోసం పనిచేయడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పై ఎక్కడ వ్యతిరేకత లేదని, సంక్షేమ పథకాలు రూపంలో ఇంటి వద్దకే అందిస్తున్నామని, మళ్లీ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు.